ప్రతి అక్షరం ప్రజాహితం

RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంపుటి - 02 సంచిక -140 పేజీలు - 08 వెల - 04/- ఆదివారం 9 మార్చి 2025

# పదేళ్లలో మహిళల భద్రతకు ప్రాధాన్యతనిచ్చాం

క్రూరమైన నేరాల్లో మరణశిక్షను విధించేలా చట్టాలను సవరించామన్న మోదీ

మహిళల నేతృత్వంలో దేశం అభివృద్ధి పథంలో పయనిస్తోందన్న ప్రధాన మంత్రి

మహిళలు గ్రామీణ ప్రాంతాల ఆత్మగా అభివర్ణించిన నరేంద్ర మోదీ



న్యూఢిల్లీ,,మార్చి,8 ఆంధ్ర ప్రగతి : తమ ప్రభుత్వం మహిళల భద్రతకు ప్రాధాన్యతను ఇచ్చిందని, అందుకే అత్యాచారం వంటి క్రూరమైన నేరాల్లో మరణశిక్షను విధించేలా చట్టాలను సవరించామని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా గుజరాత్‌లోని నవసారిలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ, మహిళల నేతృత్వంలో దేశం అభివృద్ధి పథంలో పయనిస్తోందని అన్నారు.అమ్మాయిలు ఆలస్యంగా ఇంటికి వస్తే తల్లిదండ్రులు ప్రశ్నిస్తుంటారని, కానీ అబ్బాయిల విషయంలోనూ అలాగే ప్రశ్నించాలని వ్యాఖ్యానించారు. మహిళల భద్రతకు ప్రాధాన్యతను ఇచ్చి, నిబంధనలు, చట్టాలను మార్చామని నరేంద్ర మోదీ అన్నారు. మిగతాది 2లో...




మహిళలు ఆర్థికశక్తిగా ఎదగాలి

మహిళా ఉత్పత్తులకు మార్కెటింగ్

మార్కాపురంలో మహిళలతో చంద్రబాబు ముఖాముఖి

పోలీస్ 'శక్తి' యాప్ ప్రారంభించిన సీఎం చంద్రబాబు

# మహిళలే సంపద సృష్టికర్తలు

## మార్కాపురంలో మహిళా దినోత్సవంలో సిఎం చంద్రబాబు



డ్వాక్రా మహిళల స్టాల్స్ ను సందర్శించిన అనంతరం మహిళలతో ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మహిళల భద్రతకు కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. ఎవరైనా ఆడబిడ్డల జోలికి వస్తే అదే వారికి ఆఖరు రోజవుతుందని హెచ్చరించారు 2లో



# రంగన్న మృతదేహానికి ముగిసిన రీపోస్టుమార్టం

వివేకా హత్య కేసులో అత్యంత కీలక సాక్షి రంగన్న

కొన్ని రోజుల కిందట అనారోగ్యంతో మృతి

తొలుత ఓసారి పోస్టుమార్టం... ఏమీ తేలని వైనం

అనుమానాలు వ్యక్తం చేస్తున్న ప్రభుత్వ పెద్దలు

రంగన్న భార్య కోరిక మేరకు మరోసారి పోస్టుమార్టం

కీలక అవయవాలు సేకరించిన ఫోరెన్సిక్ నిపుణులు



# మనమిత్రతో ప్రజలకు సౌకర్యాలు చేరువ చేశాం



చట్టసభలో ప్రతిపక్ష హోదాకు నిబంధనలు

ప్రపంచ భాషలతో ఉద్యోగ,ఉపాధి అవకాశాలు

ఇండియాటుడే కాన్‌క్లేవ్‌లో మంత్రి నారా లోకేశ్

న్యూఢిల్లీ,,మార్చి,8 ఆంధ్ర ప్రగతి : శాసనసభలో ప్రతిపక్ష హోదా ఉండాలంటే మొత్తం సభ సంఖ్యాబలంలో పదిశాతం ఉండాలని ఐటిశ్శాఖ మంత్రి నారా లోకేశ్ అన్నారు. చట్టాన్ని గౌరవించే వ్యక్తిని తానని చెప్పారు. పార్లమెంట్, శాసనసభలో ఉండే నిబంధనలను తాము ఎలా ఉల్లంఘిస్తామని ప్రశ్నించారు. జగన్‌కు ప్రతిపక్ష హోదాపై మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీలో ఇండియాటుడే నిర్వహించిన కన్‌క్లేవ్‌లో లోకేశ్ మాట్లాడారు. ప్రపంచ భాషలు నేర్చుకోవడం ద్వారా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరుగుతాయని వివరించారు. జర్మనీ, జపాన్ భాషలను నర్సింగ్ వృత్తిలో ఉండే వారికి నేర్పిస్తున్నామని. దాని ద్వారా వారికి ఆదేశాల్లో అవకాశాలు లభిస్తాయని చెప్పారు. మిగతాది 2లో...

# మహిళా రక్షణలో కేంద్ర,రాష్ట్రాలు విఫలం

మహిళాదినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన షర్మిల



2లో

# టెన్త్ విద్యార్థులకు ఏపీఎస్ ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం



అమరావతి,,మార్చి,8 ఆంధ్ర ప్రగతి : ఆంధ్రప్రదేశ్‌లో ఈ నెల 17 నుంచి పదో తరగతి పరీక్షలు ప్రారంభం కానున్నాయి. మొత్తం 6.49 లక్షలమంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. ఇందుకోసం 3,450 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలో విద్యార్థుల సౌకర్యార్థం ఆర్టీసీ కీలక నిర్ణయం తీసుకుంది. విద్యార్థులు ఇంటి నుంచి పరీక్ష కేంద్రానికి, అక్కడి నుంచి తిరిగి ఇంటికి ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించవచ్చుంటూ ఆర్టీసీ ఆదేశాలు జారీ చేసింది. పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, సిటీ ఆర్డినరీ బస్సుల్లో విద్యార్థులు తమ హాల్ టికెట్ చూపించి ఉచితంగా ప్రయాణించవచ్చు.

# స్వయం సహాయక సంఘాల సభ్యుల వయోపరిమితి పెంపు

15 నుంచి 65 ఏళ్ల వరకు మహిళలకు అవకాశం

ఇందిరాశక్తి సభలో సిఎం రేవంత్ ప్రకటన



హైదరాబాద్,మార్చి,8 ఆంధ్ర ప్రగతి :పపంచ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు సీఎం రేవంత్‌రెడ్డి గుడ్‌న్యూస్ చెప్పారు. స్వయం సహాయక సంఘాల సభ్యుల వయోపరిమితిని పెంచుతున్నట్లు ప్రకటించారు. 15యేళ్ల నుంచి 65 యేళ్లలోపు మహిళలందరూ స్వయం సహాయక సంఘాల్లో సభ్యులుగా చేరాలన్నారు. తెలంగాణ మహిళల అర్థికాభివృద్దే..రాష్ట్ర ఆర్థికాభివృద్ధి..ఇప్పటికే మహిళా సంఘాల్లో 65లక్షల మంది సభులున్నారు..కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తే వన్ ట్రిలియన్ డాలర్ ఎకానమి చాలా ఈజీ అన్నారు. మహిళల ఉన్నతికి రాష్ట్రప్రభుత్వం అనేక విధాలుగా కృషి చేస్తుందన్నారు సీఎం రేవంత్ రెడ్డి. ప్రతి జిల్లా కేంద్రానికి ఇందిరా మహిళశక్తి భవనాన్ని మిగతాది 2లో...

# వైసీపీ 'యువతపోరు'

పోస్టర్ ఆవిష్కరించిన వైవీ సుబ్బారెడ్డి

కూటమి ప్రభుత్వం యువతను మోసం చేసిందన్న వైసీపీ నేతలు

ఈ నెల 12న 'యువత పోరు' పేరిట ధర్నా కార్యక్రమం

కూటమి మోసాలను ఎండగడతామన్న వైవీ సుబ్బారెడ్డి



2లో

# మహిళలే సంపద సృష్టికర్తలు

## ఎవరైనా ఆడబిడ్డల జోలికి వస్తే అదే వారికి ఆఖరు రోజు






### మహిళలు ఆర్థికశక్తిగా ఎదగాలి

### మహిళా ఉత్పత్తులకు మార్కెటింగ్ కల్పిస్తాం

### మార్కాపురంలో మహిళా దినోత్సవంలో సీఎం చంద్రబాబు

### మార్కాపురంలో మహిళలతో చంద్రబాబు ముఖాముఖి

### పోలీస్ 'శక్తి' యాప్ ప్రారంభించిన సీఎం చంద్రబాబు

**ఒంగోలు,మార్కాపురం,మార్చి,8 ఆంధ్ర ప్రగతి :** ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబుప్రకాశం జిల్లా మార్కాపురంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డ్వాక్రా మహిళల స్టాల్స్ ను సందర్శించిన అనంతరం మహిళలతో ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మహిళల భద్రతకు కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. ఎవరైనా ఆడబిడ్డల జోలికి వస్తే అదే వారికి ఆఖరు రోజవుతుందని హెచ్చరించారు. ఇతరులకు స్ఫూర్తినిచ్చేలా మహిళలు ఎదగాలని ఆకాంక్షించారు. మహిళలు సంపాదించకపోతే పురుషులు చులకనగా చూస్తారని అన్నారు. ఈ ఏడాదిలో లక్ష మంది మహిళా పారిశ్రామిక వేత్తలను తయారుచేస్తామని చెప్పారు. ఆడబిడ్డలు సంపాదించేందుకే డ్వాక్రా ప్లాట్ ఫామ్ సృష్టించామని వెల్లడించారు. ఇక, తాను రాజకీయాల్లో ఉండడం వల్ల డబ్బు సంపాదించలేకపోయానని... తన అర్ధాంగి భువనేశ్వరి వ్యాపారం చేసి డబ్బులు సంపాదిస్తున్నారని తెలిపారు. ఇంట్లో నాకు కూడా డబ్బులిచ్చే స్థాయికి భువనేశ్వరి ఎదిగారు అని చంద్రబాబు గర్వంగా చెప్పారు.

మార్కాపురం కార్యక్రమంలో సీఎం చంద్రబాబు మహిళల భద్రత కోసం పోలీస్ శాఖ రూపొందించిన 'శక్తి' యాప్ ను ఆవిష్కరించారు. చేనేత ఉత్పత్తులకు ప్రాచుర్యం కల్పించేలా చేనేత రథాన్ని ప్రారంభించారు. ఈ-వ్యాపారి పోర్టల్ డెలివరీని కూడా చంద్రబాబు ప్రారంభించారు.

మహిళలు ఆర్థికశక్తిగా ఎదగాలన్నదే తమ లక్ష్యమని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. వారుఆదాయం ఆర్జించాలనే ఉద్దేశంతో డ్వాక్రా సంఘాలు ఏర్పాటు చేశామని సీఎం చంద్రబాబు అన్నారు. ఎన్నో సవాళ్లను ఎదుర్కొని డ్వాక్రా సంఘాలు నిలబడ్డాయని తెలిపారు. మహిళా దినోత్సవం సందర్భంగా ప్రకాశం జిల్లా మార్కాపురంలో మహిళలతో ఆయన ముఖాముఖి నిర్వహించి మాట్లాడారు. మహిళలు పారిశ్రామికంగా ఎదిగేలా ప్రోత్సహిస్తున్నామన్నారు. వారు వ్యాపారంలో రాణించేలా 24 సంస్థలతో ఒప్పందం చేసుకున్నట్లు చెప్పారు. మేజర్ పంచాయతీల్లోనూ అరకు కాఫీ సెంటర్లు ఏర్పాటు చేయాలన్నారు. ప్రపంచాన్ని మెప్పించే శక్తి మహిళలకు ఉంది. అరకు కాఫీకి పాతికేళ్ల క్రితమే బ్రాండ్ ఇమేజ్ తీసుకొచ్చాను. ప్రతి గ్రామంలో వీటి ఔట్‌లెట్స్ ఏర్పాటు కావాలి. అరకు కాఫీ మరో స్టార్ బక్స్ కావాలన్న ఆకాంక్షను వెల్లడించారు.. హైదరాబాద్‌లో మహిళా పారిశ్రామికవేత్తల కోసం గతంలో 35 ఎకరాలు కేటాయించాను. మహిళలు చేసిన ఉత్పత్తులకు మార్కెటింగ్ కల్పించే బాధ్యత నాది' అని చంద్రబాబు తెలిపారు. ఈ సందర్భంగా స్వయం సహాయక బృందాలు ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు. బృందాల్లోని మహిళలు తయారు చేసిన ఉత్పత్తుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. అరటి వ్యర్థాలతో తయారు చేసిన టోపీని చంద్రబాబు ధరించారు. పోలీసు శాఖ రూపొందించిన 'శక్తి యాప్'ను ప్రారంభించారు. చేనేత రథాన్ని ప్రారంభించడంతో పాటు మహిళా ర్యాపిడో డ్రైవర్లను అభినందించారు. గుర్రపుడెక్క, అరటి, కొబ్బరి వ్యర్థాలతో పీచు తయారీ ద్వారా ఆదాయం లభిస్తుందని సీఎం చంద్రబాబు తెలిపారు. దీనిపై దృష్టి పెట్టాలని సూచించారు. మహిళలు తయారు చేసిన ఉత్పత్తులకు నాణ్యత, బ్రాండింగ్ తీసుకురావాలన్నారు. అనంతరం ఈ-వ్యాపారి పోర్టల్ డెలివరీని ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఆంధ్రప్రదేశ్ లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పిస్తామంటూ హామీ ఇచ్చి అధికారం చేపట్టాక మాటమార్చారంటూ సీఎం చంద్రబాబుపై వైసీపీ నేతలు విమర్శలు చేస్తున్నారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలు రాష్ట్రవ్యాప్తంగా ఉచితంగా ప్రయాణించవచ్చని చెప్పి ఇప్పుడు జిల్లా పరిధిలోనే ఉచితమని కొర్రీలు పెడుతున్నారని ఆరోపించారు. ఎన్నికల హామీలను అమలు చేయడంలో ఆంక్షలు పెడుతున్నారంటూ మండిపడుతున్నారు. వైసీపీ విమర్శలపై తాజాగా టీడీపీ నేతలు స్పందించారు. మొదటి నుంచి జిల్లా పరిధిలో మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణ సదుపాయం కల్పిస్తామనే తమ నాయకుడు హామీ ఇచ్చారని స్పష్టం చేశారు. దీనికి సంబంధించి చంద్రబాబు ఎన్నికల ప్రచారంలో మాట్లాడిన వీడియోతో వైసీపీ నేతలకు కౌంటర్ ఇచ్చారు.'జిల్లాలో ఎక్కడి నుంచి ఎక్కడికైనా మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఫ్రీగా ప్రయాణించవచ్చని టీడీపీ చీఫ్ చంద్రబాబు, యువనేత నారా లోకేశ్ ఎన్నికల ప్రచారంలో స్పష్టమైన హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం ఇప్పుడు ఆ హామీని అమలు చేస్తోంది. ఈ హామీతో మహిళలకు మేలు జరగడం ఓర్వలేని జగన్ ఉచిత బస్సు ప్రయాణంపై విషం కక్కుతున్నాడు" అంటూ టీడీపీ నేతలు మండిపడ్డారు. కాగా, ఈ విషయాన్ని వైసీపీ నేత శాసనమండలిలో లేవనెత్తగా మంత్రి గుమ్మడి సుధారాణి జవాబిస్తూ.. 'ఉచిత బస్సు పథకం కింద జిల్లాల్లో మహిళలు ప్రయాణం చేయవచ్చు, ఇతర జిల్లాలకు వెళ్లాల్సి వస్తే మాత్రం టికెట్ తీసుకోవాలి' అని తెలిపారు.



# మనమిత్రతో ప్రజలకు సౌకర్యాలు చేరువ చేశాం

**(మొదటి పేజీ తరువాయి)**
పిల్లలకు ఏది ఇష్టమో అది నేర్చుకునే అవకాశాలు ఇవ్వాలని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. మనమిత్ర పథకం ద్వారా వాట్సాప్ సేవలను ఏపీలో అందుబాటులోకి తీసుకువచ్చామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ మంత్రి నారా లోకేష్ తెలిపారు. కుల ధ్రువపత్రాలు, హాల్ టికెట్లు, ఇతర పత్రాలు,ల్యాండ్ రికార్డులన ఈజీగా వాట్సాప్ సేవలో పొందవచ్చని అన్నారు.విశాఖపట్నంలో డేటా సెంటర్ ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ఆంధప్రదేశ్ ఎల్లప్పుడు దేశ ప్రగతిలో దోహదపడుతుందని అన్నారు. ర్ణాటకకు బెంగళూరు, తెలంగాణకు హైదరాబాద్ ఉంటుందని చెప్పారు. ఆంధప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడు అడ్వాంటేజ్‌గా పని చేస్తున్నారని తెలిపారు. టాటా పవర్‌తో 7 గిగా వాట్స్ ఒప్పందం జరిగిందని తెలిపారు. ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్‌కు అందరూ సిద్ధంగా ఉండాలన్నారు. రాష్ట్రంలో తెలుగును ప్రమోట్ చేస్తున్నామని.. స్థానిక భాష తెలుగు అని ఉద్ఘాటించారు. భాషను బలవంతంగా రుద్దుతారని తాను నమ్మనని చప్పారు. వివిధ భాషలు నేర్చుకోవడం అవసరమన్నారు. ఏపీలో రెడ్ బుక్ మైయింటైయిన్ చేస్తున్నామని అన్నారు. వైసీపీ పాలనలో ఇసుక అక్రమ మైనింగ్ జరిగింది, సుప్రీంకోర్టులో కేసు కూడా నడుస్తుందని తెలిపారు. ఎన్డీఏకు తాము భేషరతుగా మద్దతు ఇస్తున్నామని ఉద్ఘాటించారు.హెచ్ ఆర్డీ శాఖ కావాలని తాను ఎంచుకున్నానని, దానిలో బలమైన టీచర్స్ యూనియన్లు ఉన్నాయని గుర్తుచేశారు. తన భార్య తన క్రెడిట్ కార్డు బిల్లు పే చేస్తుందని చెప్పారు. మహిళా దినోత్సవం ఒక్క రోజు మాత్రమే కాదు ...ప్రతిరోజూ జరుపుకోవాలని అన్నారు. సీఎం చంద్రబాబు నాయుడును అరెస్ట్ చేయడంతో హైదరాబాద్‌లో 45000 మంది ఐటీ ఉద్యోగులు చంద్రబాబుకు మద్దతు తెలిపారని గుర్తుచేశారు.

## ముగిసిన రంగన్న మృతదేహానికి రీపోస్టుమార్టం

**అమరావతి,మార్చి,8 ఆంధ్ర ప్రగతి :**
:వివేకా హత్య కేసులో ప్రత్యక్ష సాక్షిగా ఉన్న వాచ్ మన్ రంగన్న కొన్నిరోజుల కిందట మృతి చెందిన సంగతి తెలిసిందే. అయితే, పోలీసు దెబ్బల వల్లే రంగన్న మరణించాడంటూ ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలో, రంగన్న భార్య కూడా భర్త మృతిపై అనుమానాలు వ్యక్తం చేయడంతో నేడు ఆయన మృతదేహానికి రీపోస్టుమార్టం చేశారు. పులివెందులలో రంగన్న మృతదేహానికి 4 గంటల పాటు రీ పోస్టుమార్టం నిర్వహించారు. ఫోరెన్సిక్ నిపుణులు రంగన్న మృతదేహం నుంచి పలు అవయవాలు సేకరించారు. ఆ అవయవాలను భద్రపరిచి పరీక్షల కోసం తరలించారు. సిట్ , రెవెన్యూ అధికారుల పర్యవేక్షణలో వైద్యులు ఈ రీ పోస్టుమార్టం ప్రక్రియను నిర్వహించారు. వివేకా హత్య కేసులో అత్యంత కీలక సాక్షి కావడంతో రంగన్న మృతి చెందగానే తొలుత ఓసారి పోస్టుమార్టం నిర్వహించారు. అందులో ఏమీ తేలలేదు. కానీ, ప్రభుత్వ పెద్దలు సైతం అనుమానాలు వ్యక్తం చేస్తుండడంతో రీ పోస్టుమార్టం చేయాలని ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాలు ఇచ్చారు.

# వైసీపీ 'యువతపోరు'

**అమరావతి,మార్చి,8 ఆంధ్ర ప్రగతి :** యువత పట్ల చంద్రబాబు ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం చూపుతోంది అని వైసీపీ ఎంపీ వైవీ సుబ్బారెడ్డి ఆరోపించారు. వారికి ఇచ్చిన ఏ హామీనీ అమలు చేయటం లేదు.. అందుకే 12న రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టరేట్ల ఎదుట ధర్నాలు చేయాలని నిర్ణయించాం.. ఫీజు రియంబర్స్మెంట్, నిరుద్యోగ భృతిని ఇవ్వాలని గట్టిగా డిమాండ్ చేస్తామన్నారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణపై పోరాటం చేస్తాం.. పేద, మధ్య తరగతి విద్యార్థుల కోసం నాణ్యమైన వైద్యం అందించాలని జగన్ 17 మెడికల్ కాలేజీలను తెచ్చారు.. ఐదు కాలేజీలను ఆల్రెడీ ప్రారంభించారు.. వీటన్నిటినీ చంద్రబాబు ప్రైవేట్ పరం చేస్తున్నారు అని వైవీ సుబ్బారెడ్డి పేర్కొన్నారు. ఇక, పేద, మధ్య తరగతి విద్యార్థులకు తీవ్ర ఇబ్బందులు తలెత్తుతాయని ఎంపీ సుబ్బారెడ్డి అన్నారు. మూడు త్రైమాసికాల నుంచి ఫీజులు ఇవ్వకుండా విద్యార్థులను చంద్రబాబు ప్రభుత్వం వేధిస్తుందన్నారు.. ప్రభుత్వం స్పందించి నిధులు ఇచ్చేంత వరకు పోరాటం చేస్తామని హెచ్చరించారు. నిరుద్యోగ భృతి పేరుతో నెలకు రూ.3 వేలు ఇస్తామంటూ యువతను మోసం చేశారు.. చంద్రబాబు వైఖరితో ఇవన్నీ నిర్వీర్యం అయ్యే ప్రమాదం ఏర్పడిందని వైవీ సుబ్బారెడ్డి చెప్పుకొచ్చారు.

## పదేళ్లలో మహిళల భద్రతకు ప్రాధాన్యతనిచ్చాం

**(మొదటి పేజీ తరువాయి)** గ్రామీణ ప్రాంత మహిళలకు మరింత సాధికారత కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. దేశ ఆత్మ గ్రామీణ ప్రాంతాల్లో ఉందని గాంధీ చెప్పారని, మహిళలు మన గ్రామీణ ప్రాంతాలకు ఆత్మగా భావిస్తున్నానని అన్నారు.ముస్లిం మహిళల జీవితాలను నిలబెట్టేందుకు ట్రిపుల్ తలాక్‌కు వ్యతిరేకంగా చట్టం తీసుకువచ్చామని గుర్తు చేశారు. మహిళల సారథ్యంలో ఎన్నో సంస్థలు విజయవంతంగా నడుస్తున్నాయని ఆయన అన్నారు. కోట్లాది మంది తల్లులు, సోదరీమణుల ఆశీర్వాదం కలిగిన తాను ప్రపంచంలోనే అత్యంత ధనికుడినని వ్యాఖ్యానించారు.

# స్వయం సహాయక సంఘాల సభ్యుల వయోపరిమితి పెంపు

**(మొదటి పేజీ తరువాయి)**
మంజూరు చేశామన్నారు. 1000మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేసేలా సోలార్ ప్లాంట్లను మహిళలకు అప్పగించామన్నారు. ఈ సందర్భంగా సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్ లో మహిళా సంఘాలు ఏర్పాటు చేసిన స్టాళ్లను సీఎం రేవంత్ రెడ్డి సందర్శించారు. మహిళా సంఘాల ఉత్పత్తుల స్టాళ్లను సందర్శించి సభ్యులతో ముచ్చటించారు. ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ నిర్వాహకులను వ్యాపారం ఎలా సాగుతుందంటూ వివరాలు అడిగి తెలుసుకున్నారు. రోజుకు రూ. 15000 వరకు వ్యాపారం జరుగుతుందని ఆర్థికంగా నిల తొక్కుకోగలుగు తున్నామని సీఎంకు చెప్పారు. ఈ సందర్భంగా లడ్డూ టేస్ట్ చూశారు రేవంత్. అనంతరం బహిరంగ సభలో మాట్లాడిన రేవంత్ మహిళల ఉన్నతికి రాష్ట్రప్రభుత్వం అనేక విధాలుగా కృషి చేస్తుందన్నారు రేవంత్ రెడ్డి. సభలో పాల్గొన్న సీతక్క మాట్లాడుతూ.. ఇందిరా మహిళా శక్తి దేశానికి ఘనకీర్తి అన్నారు. రాష్ట్రంలోని కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేస్తామన్నారు. 600 ఆర్టీసీ బస్సులకు మహిళలను ఓనర్లు చేశామన్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా 115 కోట్ల మంది మహిళలు ప్రయాణించారన్నారు. 31 జిల్లాల్లో మహిళా పెట్రోల్ బంక్ లకోసం ఒప్పందం జరిగిందన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా మహిళా సంఘాల సభ్యులకు ప్రమాదబీమా, రుణబీమా కల్పించామన్నారు. పది లక్షల ప్రమాద బీమా , రెండు లక్షల వరకు లోన్ బీమా ఇస్తున్నట్లు మంత్రి సీతక్క చెప్పారు. మహిళలకోసం పాటుపడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మహిళలు దీవించాలని కోరారు. మహిళల అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అనేక కార్యక్రమాలను చేపడుతుంటే.. కొంతమంది ఓర్వలేకపోతున్నారని మంత్రి సీతక్క విమర్శించారు.

# మహిళా రక్షణలో కేంద్ర,రాష్ట్రాలు విఫలం

**అమరావతి,మార్చి,8 ఆంధ్ర ప్రగతి :**
మహిళలకు రక్షణ కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం అవుతున్నాయని ఆంధప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా రెడ్డి విమర్శలు చేశారు. మహిళలు అందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. శనివారంవిజయవాడలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మీడియాతో షర్మిల మాట్లాడారు. స్త్రీ లేకపోతే జననం లేదు... గమనం లేదు. అసలు సృష్టే లేదని ఉద్ఘాటించారు. తల్లిగా, సోదరిగా, భార్యగా, కూతురుగా జీవితంలోని ప్రతి దశలోనూ మగవాడిని నడిపించేది మహిళ అని కొనియాడారు. స్త్రీ ఎక్కడ గౌరవం పొందుతుందో ఆ ఇల్లు, రాష్ట్రం, దేశం సుభిక్షంగా ఉంటుందని చెప్పారు. ఇవాళ దేశంలో, రాష్ట్రంలో మహిళలకు భద్రత లేదని విమర్శించారు. మహిళలు అంటే బీజేపీకి కనీస గౌరవం లేదని వైఎస్ షర్మిలా రెడ్డి మండిపడ్డారు. టు బ్యాంక్ కోసం మహిళలను సెకండ్ క్లాస్ సిటిజన్ కింద బీజేపీ లెక్కగట్టిందని వైఎస్ షర్మిలా



రెడ్డి విమర్శించారు. వికసిత భారత్‌లో గంటకు 50 మంది మహిళలపై భౌతిక దాడులు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. రోజుకు 80 మంది మహిళలపై లైంగిక వేధింపులు జరగడం అత్యంత శోచనీయమని వాపోయారు. పేరుకే నారీశక్తి వందన్ ... కానీ ఆచరణలో మాత్రం అమలు చేయడం లేదని చెప్పారు. మహిళలను వేధించిన చరిత్ర బీజేపీ, దాని అనుబంధ సంఘాలదని ధ్వజమెత్తారు. మహిళల భద్రతపై ఎన్ని ఫాస్టాక్ చట్టాలు. ఉన్నా... ఆచరణలో మహిళలకు న్యాయం శూన్యమని చెప్పారు. ఇటు రాష్ట్రంలో సైతం మహిళలకు గౌరవం లేదని వైఎస్ షర్మిలా రెడ్డి మండిపడ్డారు. డిచిన పదేళ్లలో 2 లక్షల మంది మహిళలపై వేధింపుల కేసులు నమోదయ్యాయని వైఎస్ షర్మిలా రెడ్డి గుర్తుచేశారు. గత ఐదేళ్లలో 25 శాతం అఘాయిత్యాలు పెరిగాయన్నారు. 54 వేల మంది మహిళల మిస్సింగ్ కేసులు నమోదు కావడం అత్యంత దారుణమన్నారు. మహిళలపై దాడుల్లో ఆంధ్రప్రదేశ్ నెంబర్ వన్‌గా ఉండటం సిగ్గుచేటుని అన్నారు. హింసకు కారణం అవుతున్న మద్యం, మత్తు పదార్థాలు అరికట్టడంలో రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని ÷ర్ అయ్యారు. మరోవైపు మహిళా సాధికారత అంటూ చేస్తున్నది కూడా మోసమేనని విమర్శించారు. మహిళలకు ఉచిత బస్సు , నెలకు రూ.15 వందల ఆర్థిక సహాయం, సున్నా వడ్డీకే రుణాలు, తల్లికి వందనం కింద ఏడాదికి రూ.15 వేలు లాంటి పథకాలు ఇస్తామని.. మహిళలకు టోకరా పెట్టారు తప్పిస్తే ఉద్ధరించింది శూన్యమని వైఎస్ షర్మిలా రెడ్డి తీవ్ర విమర్శలు గుప్పించారు

# సమాజ అభివృద్ధికి మహిళలు మూల స్తంభం లాంటివారు



**-మహిళల ఆర్థిక పరిపుష్టే ప్రభుత్వ లక్ష్యం.**
**-అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో ఇన్ చార్జి మంత్రి ఫరూక్.**
**-నెల్లూరులో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు.**





ఆంధ్ర ప్రగతి నెల్లూరు మార్చి 8:
ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు ముఖ్యమంత్రిగా చేపట్టిన విప్లవాత్మకమైన సంక్షేమ పథకాలలో మహిళల ఆర్థిక స్వావలంబనకు పునాది వేశారని నెల్లూరు జిల్లా ఇన్ చార్జి మంత్రి, రాష్ట్ర న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అన్నారు. శనివారం నెల్లూరు నగరంలోని కస్తూర్భ కళాక్షేత్రంలో జిల్లా కలెక్టర్ ఆనంద్ అధ్యక్షతన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మహిళా దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథులుగా జిల్లా ఇన్చార్జి మంత్రి ఎన్ఎండి ఫరూక్, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, రాష్ట్ర వక్ఫ్‌బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్, జిల్లా కలెక్టర్ ఆనంద్, ఎస్పీ కృష్ణకాంత్, నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి హాజరయ్యారు. మొదట మహిళాదినోత్సవాన్ని పురస్కరించుకుని కళాక్షేత్రం ప్రాంగణంలో ఏర్పాటుచేసిన సెల్ఫీబూత్‌ను ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి ప్రారంభించారు. అనంతరం ఐసిడిఎస్, డిఆర్‌డిఎ, మెప్మా, పోలీసు, రిజర్వ్‌బ్యాంకు ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక స్టాళ్లను అతిథులు సందర్శించారు. ముఖ్య అతిథులు జ్యోతి ప్రజ్వలనతో వేడుకలను ప్రారంభించారు. సమావేశానికి హాజరైన మహిళలను ఉద్దేశించి ఇన్ చార్జి మంత్రి ఫరూక్ ప్రసంగించారు. మహిళల ఆర్థిక స్వావలంబనకు శ్రీకారం చుట్టిన ఘనత దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావుకే దక్కిందన్నారు. 1986-87లో మహిళలందరూ రాజకీయాల్లో రావాలనే లక్ష్యంతో ఎన్టీఆర్ బీసీలకు 20శాతం, మహిళలకు 9శాతం రిజర్వేషన్లు కల్పించి మహిళలను ప్రోత్సహించడం జరిగిందన్నారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో పార్లమెంటులో ఆర్టికల్ 73, 74 ప్రకారం రిజర్వేషన్లు కల్పించినట్లు చెప్పారు. రాష్ట్రంలో సర్పంచ్, ఎంపిటిసి, జడ్పిటిసి, ఎంపిపి, జడ్పీ చైర్మన్ ఐదెంచెల వ్యవస్థకు నాంది పలికి మహిళలకు పెద్దఎత్తున అవకాశాల కల్పించేందుకు ఎన్టీఆర్ కృషిచేశారన్నారు. మైనార్టీ ఆడబిడ్డల కోసం షాదీముబారక్‌ను తాను మంత్రిగా వున్న సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభించినట్లు గుర్తుచేశారు. ప్రస్తుతం షాదీ ముబారక్ కార్యక్రమం దేశవ్యాప్తంగా అమలవుతున్నదని అన్నారు. రాష్ట్రంలో గత ఐదేళ్లు ఈ కార్యక్రమం జరగలేదని, మైనార్టీలు, బీసీలు, ఎస్టీ, ఎస్సీల కోసం మళ్లీ ప్రారంభించేందుకు సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లనున్నట్లు మంత్రి చెప్పారు. విద్యార్థులందరూ బడికి రావాలనే ఉద్దేశ్యంతో 2001లో మధ్యాహ్న భోజనాన్ని సీఎం చంద్రబాబు ప్రారంభించారని, ఇప్పుడు ఇంటర్ విద్యార్థులకు కూడా మంత్రి నారా లోకేష్ మధ్యాహ్న భోజనాన్ని ప్రవేశపెట్టినట్లు చెప్పారు. దీనిద్వారా అన్ని పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య కూడా పెరిగిందన్నారు. మహిళలు ఆర్థిక పరిపుష్టి సాధించి అన్ని రంగాల్లో ముందంజ వేయాలన్నదే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ఆ దిశగానే మహిళల ఆర్థిక పరిపుష్టికి ప్రభుత్వం కృషిచేస్తుందన్నారు. మహిళలు ఆర్థికంగా, సామాజికంగా స్వయంగా ఎదిగేందుకు సంక్షేమ పథకాలతో పాటు సబ్సిడీపై రుణాలు, కుట్టుమిషన్లు అందించనున్నట్లు మంత్రి ఫరూక్ హర్షద్వారాల మధ్య ప్రకటించారు. కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ ఓర్పు, నేర్పు, సహనం మహిళల సొత్తు అని, జీవితంలో ఎన్ని ఒడిదుడులు ఎదురైనా తట్టుకుని నిలబడే శక్తి ఒక్క మహిళ ఉంటుందని అన్నారు. సృష్టికి మూలం మహిళే అని, తల్లిగా, భార్యగా, అక్కగా, చెల్లిగా అన్ని బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఆత్మవిశ్వాసం, మంచి ఆలోచనలు, మనోధ్యైర్యం, ఆత్మ గౌరవంతో ఏదైనా ఒక లక్ష్యాన్ని సాధించాలనే దృఢ సంకల్పం ఉంటే తప్పకుండా విజేతలుగా నిలుస్తామని చెప్పారు. ఒకసారి ప్రయత్నించి నిరాశ చెందకుండా, మళ్లీ మళ్లీ సంకల్పబలంతో ప్రయత్నిస్తే తప్పకుండా గెలిచి తీరుతామని అన్నారు. కుటుంబ వ్యవస్థను సమపాళ్లలో ముందుకు నడిపిస్తూ, ఎన్నో ఒడిదుడుకులను అధిగమిస్తున్న మహిళలు అదే ఓర్పుతో అనుకున్న లక్ష్యాల వైపు పయనించాలని పిలుపునిచ్చారు. మహిళలందరూ కుటుంబ బాధ్యతలను సక్రమంగా నెరవేర్చిన అనంతరమే సమాజంలో మన హక్కుల కోసం పోరాటం చేయాలని సూచించారు. మహిళల అభ్యున్నతికి అన్న ఎన్టీఆర్ ఎంతో కృషిచేశారని, ఆస్తిలో హక్కు కల్పిస్తే, సీఎం చంద్రబాబు డ్వాక్రా సంఘాల ద్వారా మహిళల ఆర్థికపరిపుష్టికి కృషిచేశారని అన్నారు. రాష్ట్ర వక్ఫ్‌బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ సృష్టికి మూలస్తంభాలు మహిళలని, ఆ మహిళలను గౌరవించాల్సిన బాధ్యత మనందరిపై వుందన్నారు. మహిళలకు స్వశక్తితో జీవించేందుకు మహిళా దినోత్సవం సందర్భంగా రూ. 440 కోట్ల మొత్తాన్ని ఆర్థిక సాయం కింద పంపిణీ చెక్కులను జిల్లా ఇన్చార్జి మంత్రి ఫరూక్ చేతుల మీదుగా అందజేశారు. డిఆర్‌డిఎ ద్వారా జిల్లాలోని 814 స్వయం సహాయక గ్రూపులకు 133 కోట్లు, 25470మందికి స్త్రీ నిధి రుణాలు 171.07 కోట్లు, విఒఆర్ఎఫ్ లోన్లు రూ.50లక్షలు, ఎంఎస్ఈ మరియు ఎస్ఎంఈ లోన్లు 35లక్షలు, మెప్మా ద్వారా 184 ఎస్‌హెచ్‌జిలకు 17.08 కోట్లు, రాపిడో బైక్‌లు, జీవనోపాధులకు, రిసోర్స్ పర్సన్స్‌కు, లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. పరిశ్రమల శాఖ ద్వారా పిఎంఈజిపి పదిమందికి రూ.1.02 కోట్లు, చేనేత, జౌళిశాఖ ద్వారా 23మందికి 19.50లక్షల ముద్రారుణాలు, లీడ్‌బ్యాంకు ద్వారా పిఎం విశ్వకర్మ పథకం ద్వారా 41మందికి 41 లక్షలు, నేషనల్ లైవ్‌స్టాక్ మిషన్ కింద ఏడుగురికి 1.80కోట్లు, కిసాన్ క్రెడిట్‌కార్డ్సు పశుసంవర్ధక, మత్స్యశాఖ రైతులు 456మందికి 3కోట్లు, పిఎం సూర్యఘర్ పథకం ద్వారా 104 మందికి 1.95కోట్లు, 5027మందికి ముద్రారుణాల కింద 67కోట్లు, సుకన్య సమృద్ధియోజన కింద 925మందికి పాస్‌బుక్‌లు, అంధులకు ఆర్థిక అసరాస్యత పుస్తకాలు ఐదుగురికి అందజేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఎ, మెప్మా, ఐసిడిఎస్ పిడిలు నాగరాజకుమారి, రాధమ్మ, సుశీల, డిఎంఅండ్‌హెచ్‌వో సుజాత, పరిశ్రమల జిఎం మారుతీప్రసాద్, లీడ్‌బ్యాంకు మేనేజర్ శ్రీకాంత్‌ప్రదీప్‌కుమార్, హ్యాండ్లూమ్స్ ఎడి వరప్రసాద్, ట్రైకార్ డైరెక్టర్ టి అనూరాధ, పలువురు జిల్లా అధికారు, మెప్మా, డిఆర్‌డిఎ పొదుపు మహిళలు పాల్గొన్నారు.

# మహిళల అభ్యున్నతికి అనేక సంక్షేమ కార్యక్రమాలు.

**-పురుషులతో సమానంగా మహిళలకు అవకాశాలు.**

**-ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు.-జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.**

















**ఆంధ్ర ప్రగతి నంద్యాల, మార్చి 08:**
మహిళల అభ్యున్నతికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పునరుద్ఘాటించారు. శనివారం నంద్యాల పట్టణంలోని కేఎల్ఆర్ ఫంక్షన్ హాల్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభమైన ఈ వేడుకల్లో నంద్యాల పార్లమెంట్ సభ్యులు బైరెడ్డి శబరి, జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్, యూనియన్ బ్యాంక్ రీజనల్ మేనేజర్ నరసింహారావు, అన్ని సంఘాల మహిళలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ మహిళలు అభ్యున్నతి చెందాలని, స్వయం శక్తితో ఎదగాలని, సాధికారత దిశగా అడుగులు వేయాలని, సమాజాన్ని ముందుండి నడిపించాలన్న ఉద్దేశంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక కార్యక్రమాలు చేపట్టి అమలు చేస్తున్నారన్నారు. 20వ శతాబ్ద ప్రథమార్థంలో పురుషులతో సమానంగా మహిళలకు సమాన హక్కులు, వేతనాలు, ఓటు తదితర అంశాలపై ప్రపంచ పోరాటాల నేపథ్యంలోనే భాగంగా ప్రతి సంవత్సరం మార్చి 8వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు జరుపుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. మహిళలు సాధించిన విజయాలపై ఉత్సవాలు చేసుకోవడమే కాకుండ ప్రతి ఆడబిడ్డకి మంచి చదువు, గౌరవము, సమ అవకాశం, భద్రత, గౌరవప్రదమైన జీవితం ఐదు అంశాలపై చర్చించుకోవడానికి ఈ వేదిక ఉపయోగపడాలన్నారు. మహిళ అంటే ఓర్పు, సహనం, శక్తి, నిబద్ధత, సామర్థ్యం, అంకితభావం, ఆత్మాభిమానం, ప్రేమ, బాధ్యత ఇవన్నీ కలగలిపిన అందమైన వ్యక్తిత్వం గల మహిళలందరికీ అంతర్జాతీయ దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ కలెక్టర్ ఉత్తేజ పరిచారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ వేడుకలు ఎంతో ఘనంగా నిర్వహించాలనే ఉద్దేశంతో అన్ని జిల్లాల్లో ఈ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున చేపట్టి అన్ని రంగాల్లో మహిళా సాధికారతకు పట్టంకడు తోందన్నారు. ప్రతి ఇంటి నుండి ఒక పారిశ్రామిక వేత్త వచ్చి దేశ, రాష్ట్ర భవిష్యత్తుకు పునాదులు వేయాలన్నారు. ఈ సందర్భంగా బ్యాంకు లింకేజీ కింద 6880 మహిళా సంఘాల సభ్యులకు 74.93 కోట్ల రూపాయలను పంపిణీ చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఓపెన్ నెట్వర్క్ డిజిటల్ సర్వీస్ ద్వారా 2455 మంది మహిళలు స్వయం ఆధారిత ఉపాధి ఉత్పత్తులను అందిస్తున్నామన్నారు. ఎంఎస్ఎంఈ కింద 37 మంది మహిళలకు గ్రౌండింగ్ యూనిట్లు, పీఎంఎజెఎవై క్రింద 69 మహిళలకు ఉత్పత్తి యూనిట్లను పంపిణీ చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. మెప్మా ద్వారా 6100 మహిళలకు బ్యాంక్ లింకేజీ రుణాలు, ట్రయాంగిల్ సర్వీస్ ప్రొవైడర్స్ ద్వారా 389 మంది మహిళలకు సర్వీసులు, 510 మంది మహిళలకు జీవనోపాధి యూనిట్లు మంజూరు చేశామన్నారు. అలాగే నేషనల్ అప్రెంటిషిప్ ట్రైనింగ్ స్కీం ద్వారా 2069 మంది మహిళలు లబ్ధి పొందారన్నారు. పీఎం విశ్వకర్మ పథకం కింద 68 మంది మహిళలు, పీఎంఈజిపి పథకం కింద 5 మంది మహిళలకు రుణాలు మంజూరు చేశామన్నారు. మైనారిటీ, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ద్వారా 315 కుట్టుమిషన్లను, చదువుకొని ఖాళీగా ఉన్న మహిళలకు స్వయం ఉపాధి కోసం 929 మందికి ఉపాధి పనులు కల్పించామని కలెక్టర్ వివరించారు. నంద్యాల పార్లమెంట్ సభ్యులు బైరెడ్డి శబరి మాట్లాడుతూ స్త్రీ లేనిదే జననం గమనం సృష్టే లేదన్నారు. అలాంటి గొప్ప మానవత్వం ఉన్న స్త్రీ మూర్తిని స్మరించుకుంటూ మహిళా దినోత్సవ వేడుకలు జరుపుకోవాలన్నారు. కుటుంబం కోసం ప్రేమను పంచుతూ కష్టాలను అధిగమిస్తూ కుటుంబంతో పాటు అన్ని రంగాలలో ముందడుగు వేసేది మహిళేనని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలకు అత్యున్నత స్థానం కల్పించి వారికి చేయూతనిచ్చేందుకు అనేక కార్యక్రమాలను చేపట్టడం జరిగిందన్నారు. ఎక్కడైతే మహిళలు గౌరవింపబడతారో ఆయా ప్రదేశాలలో దేవతలు ఉంటారన్న విషయాన్ని ఎంపీ వివరించారు. ట్రిపుల్ తలాక్ ను రద్దు చేసిన దేశం మన భారతదేశమన్నారు. పురుషులతో సమానంగా ఉండాలని అన్నింటిలో సమానత్వ అవకాశాలు చట్టాలు కల్పించాయని ఈ సందర్భంగా ఆమె గుర్తు చేశారు. పిల్లలకు విలువలతో కూడిన విద్యను అందించి ఆడపిల్లలను ఆడ పులిగా పెంచాలని ఎంపీ కోరారు. అంతకుముందు ఆవరణలో ఏర్పాటుచేసిన ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులు, మహిళా సంఘాల చేతివృత్తుల వస్తువుల ప్రదర్శనశాలలను కలెక్టర్ ఎంపీ పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. మహిళలు, విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక, సాంప్రదాయ నృత్యాలు ప్రేక్షకులను అలరించాయి. ఈ వేడుకల్లో జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, పెద్ద ఎత్తున మహిళలు పాల్గొని విజయవంతం చేశారు.

# ఎస్ డిపి ఐ కార్యాలయంపై ఇడి దాడిని ఖండించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు.



ఆంధ్ర ప్రగతి నంద్యాల మార్చి 08:
నంద్యాల జిల్లా ఎస్డిపిఏ కార్యాలయంపై ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ దాడులు నిర్వహించడాన్ని నంద్యాల కాంగ్రెస్ పార్టీ నాయకులు తప్పు పట్టారు. ఈ సందర్భంగా దాసరి చింతలయ్య మాట్లాడుతూ ఢిల్లీలో ఎస్డిపిఐ జాతీయ అధ్యక్షున్ని అరెస్టు చేసినందుకు నిరసన తెలిపినందుకు నంద్యాల జిల్లా ఎస్డిపిఐ కార్యాలయంపై దాడులు చేయడం సరైనది కాదన్నారు. ప్రజాస్వామ్యంలో శాంతియుతంగా నిరసన తెలిపేందుకు ప్రతి ఒక్క రాజకీయ పార్టీకి హక్కు ఉందని, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రజాస్వామ్య హక్కులను కాలరాయడం సరైంది కాదన్నారు. ఇడి అధికారులు దాడులు చేయడం నియంతృత్వ చర్యలను తలపిస్తోందన్నారు. స్వతంత్ర దర్యాప్తు సంస్థ ఆయిన ఇడి ఇటువంటి దాడులు చేసి బెదిరించాలని చూడడం సరయింది కాదన్నారు. రాజకీయ నాయకుల్ని అక్రమ. అరెస్టులతో వేధించడని ఖండిస్తున్నాం అని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీనియర్ నాయకులు దాసరి చింతలయ్య, డాక్టర్. చింతల మోహన్ రావు ,ప్రసాద్, జాకిర్, రవి,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.


# పరివర్తన లైఫ్ సెంటర్లో ఘనంగా మహిళా దినోత్సవ కార్యక్రమం.

ఆంధ్ర ప్రగతి నంద్యాల మార్చి 08:
నంద్యాల పట్టణ శివారులో వున్న పరివర్తన లైఫ్ సెంటర్ నందు నంద్యాల జిల్లా ఉపాధ్యక్షుడు దాల్మిల్ అమీర్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించి మహిళలను 200 మందికి నిత్యవసర సరుకులు పంపిణీ చేసి అదేవిధంగా మహిళలను సన్మానించడం జరిగింది. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నంద్యాల పట్టణంలోని ఎస్సార్ బీసీ నందు పరివర్తన లైఫ్ సెంటర్లో మహిళా దినోత్సవ కార్యక్రమ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమంలో 200 మంది మహిళలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు డాక్టర్ అమీర్ భాష పాల్గొని మహిళలు అందరూ ధైర్యం తోటి పట్టుదల తోటి సమాజంలో ఎదురయ్యే సమస్యలను విజయవంతంగా ఎదుర్కోవాలని వారికి మేము




ఎల్లప్పుడూ మా సహాయ సహకారాలు ఉంటాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శారదాబాయి అడిషనల్ డిహెచ్ఎంఓ నంద్యాల జిల్లా, డాక్టర్ బి వి ఎస్ నాయుడు డాక్టర్ తనూజ ఐకాన్ హాస్పిటల్ , డాక్టర్ షర్మిల భాను ఇండస్ హాస్పిటల్స్, డాక్టర్ శశికళ రెడ్డి వైఎస్ఆర్సిపి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు, డాక్టర్ నీరజ ఐకాన్ హాస్పిటల్ , డాక్టర్ నిరంజన్ ప్రొఫెసర్ నంద్యాల మెడికల్ కాలేజ్, మహిళలు పాల్గొన్నారు.





# అహోబిల నరసింహస్వామి ఆశీస్సులు ప్రజలందరికీ కలగాలి.

**-మూలసాగరంలో బండి తిరునాల వేడుకలలో పాల్గొన్న ఎన్ఎండి ఫయాజ్.**

ఆంధ్ర ప్రగతి ఆళ్లగడ్డ మార్చి 08:
రాష్ట్రంలోని ప్రజలందరికీ అహోబిల నరసింహస్వామి ఆశీస్సులు ప్రజలందరికీ కలగాలని టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా నంద్యాల పట్టణం మూలసాగరం టిడిపి నాయకులు కేఎల్ దీపక్ రెడ్డి ఆహ్వానం మేరకు మూలసాగరంలో బండి తిరునాల వేడుకలలో టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ పాల్గొన్నారు. ఊరేగింపుకు వచ్చిన ఫయాజ్ కు స్థానిక టిడిపి నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫయాజ్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం అహోబిలం నరసింహస్వామి బ్రహ్మోత్సవాలకు ములసాగరంలో దేవుడి బండి ఊరేగింపు జరుగుతుందని. ఈ సందర్భంగా పొట్టేళ్ల మొక్కుబడి తీర్చుకొని బండికి




టెంకాయ కొట్టారు. రాష్ట్రంలో ప్రజలు అందరికీ అహోబిలం నరసింహస్వామి ఆశీస్సులు ప్రజలు అందరికీ కలగాలని అన్నారు. అహోబిల నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు కన్నుల పండుగగా జరుగుతాయన్నారు. బ్రహ్మోత్సవాలకు అన్ని రాష్ట్రాల నుంచి ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొంటారని అన్నారు. బ్రహ్మోత్సవాల్లో స్వామి వారి అలంకరణలు, డోలు, సన్నాయి వాయిద్యాలు,



వేద మంత్రాలు కనులార విందం కలిగిస్తాయని అన్నారు. ప్రతి ఏటా ఆనవాయితీగా మూలసగరం లో బండి తిరునాళ్ జరుగుతుందని ప్రతి ఇంటి నుంచి స్వామి వారి బ్రహ్మోత్సవాలకు తోచినంత సహాయం చేయడం ఈ ప్రాంత ప్రజల అదృష్టం అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, గ్రామ పెద్దలు,మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రాధా బోటిక్ షాప్ ను ప్రారంభించిన ఎన్ ఎం డి ఫయాజ్



ఆంధ్ర ప్రగతి నంద్యాల మార్చి 08:
నంద్యాల పట్టణంలోని సంజీవనగర్ రామాలయం వెనకాల అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా అనూష చౌదరి నూతనంగా ఏర్పాటు చేసిన రాధా బోటిక్ షాపును టిడిపి రాష్ట్ర యువ నాయకుడు ఎన్ఎండి ఫయాజ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎన్ఎండి



ఫయాజ్ మాట్లాడుతూ ఫ్యాషన్ డిజైనింగ్ , మగ్గం వర్క్, కంప్యూటర్ వర్క్, ఎంబ్రాయిడింగ్ డిజైనింగ్ బయట మార్కెటింగ్ కంటే తక్కువ ధరలకే ఇవ్వడం ఈ షాప్ స్పెషాలిటీ అని తెలిపారు. ఈ అవకాశాన్ని నంద్యాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు ఎన్ఎండి ఫయాజ్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కామిని మల్లికార్జున, గోవింద నాయుడు, బుగ్గ రాముడు, ఉప్పరి సురేష్ కుమార్ , బద్రిశెట్టి రవి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిభకు వికలత్వం అడ్డుకాదని నిరూపించిన మహిళలు.

**-బధిర మహిళల మధ్య ప్రపంచ మహిళా దినోత్సవం జరుపుకోవడం ఎంతో ఆనందం.**
**-భారతదేశం మహిళలకు ఎంతో ప్రాధాన్యత ఇస్తుంది.**
**-నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.**



ఆంధ్ర ప్రగతి నంద్యాల మార్చి 08:
ప్రతిభకు వికలత్వం అడ్డుకాదని బధిర మహిళలు నిరూపించారని, భారతదేశం మహిళలకు ఎంతో ప్రాధాన్యత ఇస్తుందని, ప్రపంచ మహిళా దినోత్సవ వేడుకలు రాష్ట్ర నలు మూలల నుంచి నంద్యాలకు వచ్చిన బధిర ( మూగ, చెవిటి ) మహిళల మధ్య ఘనంగా తాను జరుపుకోవడం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. శనివారం నంద్యాల పట్టణంలో రాష్ట్ర స్థాయి బదిర ( మూగ, చెవిటి ) మహిళలు వేడుకగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకున్నారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ కొందరికి అన్ని అవయవాలు సక్రమంగా పనిచేసిన ఎన్నో తప్పులు చేస్తున్నారని, వాటికీ భిన్నంగా మూగ, చెవిటి ( బధిర ) మహిళలు వారిలో లోపం ఉన్నా ఉన్నత చదువులు చదివి తమ కాళ్ళపై తాము నిలబడుతూ ప్రభుత్వ, ప్రయివేట్ ఉద్యోగాలు చేస్తూ కుటుంబాలను పోషిస్తూ తాము ఎవరికీ తక్కువ కాదని నిరూపిస్తున్నారని వారికి నా హ్యాండ్సఫ్ అని ఎంపీ శబరి అన్నారు. శుభ కార్యలలో కేక్ కట్ చేసి ఆనందం కోసం శబ్దంతో కూడిన చప్పట్లు కొట్టడం చూశామని, అయితే ఇక్కడ ప్రపంచ మహిళా దినోత్సవ వేడుకల్లో మూగ, చెవిటి ( బధిర ) మహిళలు కేక్ కట్ చేయగానే రెండు చేతులు పైకెత్తి చేతులు ఊపుతూ ఆనందం వ్యక్తం చేయడం తనను కలిచి వేసిందన్నారు. ప్రతి విద్యార్థిని మధ్యలో చదువు ఆపుకోవద్దని, చదువు మహిళకు మనో ధైర్యం అందిస్తుందని, సమాజంలో మహిళ గౌరవంగా జీవించేందుకు చదువు ఆయుధంగా ఉపయోగపడుతుందని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. ఉద్యోగ, ఉపాధి చేస్తూ కుటుంబాలకు అండగా నిలుస్తున్న బధిర మహిళలే అందుకు స్ఫూర్తి అని నిజమైన మహిళా సాధికారత అంటే ఇదేనని, అన్ని రంగాల్లో మహిళలు రానించాలని, రాష్ట్ర నలుమూలల నుంచి నంద్యాలకు వచ్చి తనకు అపూర్వ స్వాగతం పలికి అంతర్జాతీయ మహిళా దినోత్సవం పండుగలా నిర్వహించిన బదిర ( మూగ, చెవిటి ) మహిళలకు నా ధన్యవాదములు అని ఎంపీ శబరి అన్నారు. వికలత్వం శాపం కాదని, వాటిని అధికమించి ముందుకు సాగే మహిళలు ఏ సమస్య, కష్టం వచ్చిన మీ ఎంపీ బైరెడ్డి శబరి ఉన్నారన్నది మరచిపోకుండా తనకు ఫోన్ చేయాలని ఎంపీ చెప్పడంతో మహిళలు ఆనందం వ్యక్తం చేశారు. ఈ



కార్యక్రమంలో అయ్యాలూరి మెట్ట వద్ద ఉన్న నవజీవన్ మూగ, చెవిటి పిల్లల ప్రత్యేక పాఠశాల ప్రిన్సిపాల్ పద్మావతి, బధిర మహిళా సంఘం రాష్ట్ర ఆర్గనైజర్ ఎం. మేరీ, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు విష్ణుప్రియ, రాష్ట్ర కమిటీ సభ్యురాల్లు టీ ఆర్ వి సత్యవాణి, ధరణి, స్వర్ణ, మంజుల, వరలక్ష్మి, రామాంజనమ్మ, తిమ్మాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జూనియర్ అసిస్టెంట్ మూగి. వినీత, నంద్యాల జిల్లా కోర్టు జూనియర్ అసిస్టెంట్ పాశం వెంకట కళ్యాణి తదితర బధిర మహిళలు పాల్గొని అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరిని ఘనంగా సత్కరించారు.

# వై ఎస్సార్సీపీ ఆద్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు.





ఆంధ్ర ప్రగతి నంద్యాల మార్చి 08:నంద్యాల పట్టణంలోని వైఎస్సార్సీపీ కార్యాలయంలో నేడు వైఎస్సార్సీపీ మహిళా మణుల ఆద్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నంద్యాల మున్సిపల్ చైర్పర్సన్ మాబున్నీసా, వైఎస్సార్సీపీ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు డా. శశికళారెడ్డి, రాష్ట్ర మాజీ దృశ్యకళల డైరెక్టర్ సునీత అమృతరాజ్, కౌన్సిలర్లు శిరీష, మనోరంజని, కోప్షన్ సభ్యురాలు శోభారాణి, మాజీ కౌన్సిలర్ కన్నమ్మ, చాంద్ బీ, లక్ష్మీదేవి మహిళా నాయకురాల్లు, కార్యకర్తలు పాల్గొని కేక్కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ...మహిళలు మున్సిపల్ చైర్పర్సన్ మహరాణులుగా అన్నిరంగాల్లో అభివృద్ధి చెందుతున్నారని, వారికి తోడ్పాడు అందించే ప్రతి ఒక్కరికి ప్రత్యేకంగా కృతజ్ఞతలను తెలిపారు. మహిళలు గృహిణులుగా, వ్యాపారవేత్తలుగా, రాజకీయరంగంలో ఇలా అనేక రంగాలలో ఉన్నతంగా రాణిసున్నారని తెలిపారు.వై ఎస్సార్సీపీ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు డా. శశికళారెడ్డి మాట్లాడుతూ....మహిళ లేనిది జననం, గమనం లేదని, మహిళ లేనిది సృష్టిలేదన్నారు. సృష్టికి అర్థమే స్త్రీ అని ప్రశంసించారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి మహిళల అభివృద్ధికి ఎంతో కృషిచేశారన్నారు. ఆడపిల్లలను రక్షిద్దాం..చదివిద్దాం అన్న నినాదాన్ని తూచాతప్పకుండా నెరవేర్చిన ఘనత మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డికి దక్కిందన్నారు. దిశవ్యవస్థను ఏర్పాటు చేసి మహిళల రక్షణ కల్పించారని, బాలికల చదువుకు పాఠశాలల అభివృద్ధి, అమ్మ ఒడి పథకాన్ని ప్రవేశ పెట్టి చదువును ప్రోత్సహించారని తెలిపారు. నేడు కూటమి ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని, తల్లికి వందనం పథకాన్ని అమలు చేస్తామని నేటికి అమలు చేయలేదని వెంటనే ముఖ్యమంత్రి తల్లికి వందనం పథకాన్ని అమలు చేసి ఆడపిల్లల చదువును ప్రోత్సహించాలని కోరారు.

# రాపిడో సంస్థ ఆధ్వర్యంలో జాతీయ మహిళా దినోత్సవం.

**-ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ రంజిత్ భాష.**

**ఆంధ్ర ప్రగతి కర్నూలు మార్చి 08:** అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ మరియు రాపిడో సంస్థ సంయుక్తంగా నిర్వహించిన అర్హులైన లబ్ధిదారులకు హీరో బైక్ మరియు రాపిడో టీషర్ట్స్, హెల్మెట్లు మహిళలకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా కలెక్టర్ పి రంజిత్ భాష ఐఏఎస్ జాయింట్ కలెక్టర్ బి. నవ్య ఐఏ ఎస్ పార్లమెంట్ సభ్యులు నాగరాజు మెప్మా సంస్థ డైరెక్టర్ భాస్కర్ రెడ్డి లబ్ధిదారులకు అందజేశారు ఈ కార్యక్రమంలో కర్నూల్ రాపిడో ఎగ్జిక్యూటివ్ బి.సతీష్ మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు



# డ్రోన్ కెమెరాతో ప్రత్యేక నిఘా..!

**-అసాంఘిక కార్యక్రమాలకు అడ్డుకట్ట. -ఎస్ఐ ఎన్ రామ్మోహన్ రెడ్డి..**

ఆంధ్ర ప్రగతి మహానంది మార్చి 08:
డ్రోన్ కెమెరాతో ప్రత్యేక నిఘా ఉంచి,అసాంఘిక కార్యక్రమాలకు అడ్డుకట్ట వేస్తున్నామని మహానంది ఎస్ఐ ఎన్ రామ్మోహన్ రెడ్డి పేర్కొన్నారు.శనివారం మహానంది మండలంలోని బుక్కాపురం, శ్రీనగరం, ఎం సి ఫారం గ్రామాల్లోని బహిరంగ ప్రదేశాల్లో డ్రోన్ కెమెరాతో పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ.. గ్రామాల్లో అసాంఘిక కార్యక్రమాల అదుపునకు డ్రోన్ కెమెరాతో నిఘా పెట్టామని , చట్టవ్యతిరేక కార్యకలాపాలు, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తున్న వారి పై, నిఘా ఉంచామన్నారు. చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మహానంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.







# మహిళలు లేనిదే జననం లేదు..

## సమాజాభివృద్ధిలో మహిళలే ప్రధాన పాత్ర.

-కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని రంగాల్లో మహిళలకు పెద్ద పీఠ వేస్తున్నాయి.

-అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేదికలో 18 వేల మందికి పైగా మహిళల లబ్ధికి రూ. 100 కోట్లు కేంద్ర ప్రభుత్వ నిధుల చెక్కులు పంపిణీ.

-నంద్యాలలో పండుగలా ప్రపంచ మహిళా దినోత్సవ వేడుకలు.

**నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, డాక్టర్ బైరెడ్డి శబరి**





**ఆంధ్ర ప్రగతి నంద్యాల మార్చి 08:**
మహిళలేనిదే జననం గమనం సృష్టే లేదని, అలాంటి గొప్ప మానవత్వం ఉన్న స్త్రీ మూర్తిని స్మరించుకుంటూ అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు జరుపుకోవాలని, కుటుంబం కోసం ప్రేమను పంచుతూ కష్టాలను అధిగమిస్తూ కుటుంబంతో పాటు అన్ని రంగాలలో ముందడుగు వేసేది మహిళేనని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు.
శనివారం నంద్యాల పట్టణం లోని ఓ ఫంక్షన్ హాల్ లో జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఆధ్వర్యంలో ప్రపంచ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలకు అత్యున్నత స్థానం కల్పించి వారికి చేయూతనిచ్చేందుకు అనేక కార్యక్రమాలను చేపట్టడం జరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా నంద్యాల జిల్లాలో సుమారు 18 వేల మంది మహిళలకు లబ్ది చేకూరేందుకు సుమారు రూ. 100 కోట్ల నిధులు చెక్కుల రూపంలో జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్, యూనియన్ బ్యాంకు రీజనల్ మేనేజర్ నరసింహారావుల చేతుల మీదుగా అందించడం ఎంపీ గా తనకు గర్వకారణంగా ఉందన్నారు.ఎక్కడైతే మహిళలు గౌరవింపబడతారో ఆయా ప్రదేశాలలో దేవతలు ఉంటారన్న విషయాన్ని ఎంపీ వివరించారు. ట్రిపుల్ తలాక్ ను రద్దు చేసిన దేశం మన భారతదేశమన్నారు. పురుషులతో సమానంగా ఉండాలని అన్నింటిలో సమానత్వ అవకాశాలు చట్టాలు కల్పించాయని ఈ సందర్భంగా ఆమె గుర్తు చేశారు. పిల్లలకు విలువలతో కూడిన విద్యను అందించి ఆడపిల్లలను ఆడ పులిగా పెంచాలని ఎంపీ శబరి పిలుపు నిచ్చారు. మహిళల అభ్యున్నతికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నాయని ఎంపీ శబరి వివరించారు.
మహిళలు అభ్యున్నతి చెందాలని, స్వయం శక్తితో ఎదగాలని, సాధికారత దిశగా అడుగులు వేయాలని, సమాజాన్ని ముందుండి నడిపించాలన్న ఉద్దేశంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక కార్యక్రమాలు చేపట్టి అమలు చేస్తున్నాయని, 20వ శతాబ్ద ప్రథమార్ధంలో పురుషులతో సమానంగా మహిళలకు సమాన హక్కులు, వేతనాలు, ఓటు తదితర అంశాలపై ప్రపంచ పోరాటాల నేపథ్యంలోనే భాగంగా ప్రతి సంవత్సరం మార్చి 8వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు జరుపుకుంటున్నామని ఎంపీ అన్నారు. మహిళలు సాధించిన విజయాలపై ఉత్సవాలు చేసుకోవడమే కాకుండ ప్రతి ఆడబిడ్డకి మంచి





చదువు, గౌరవము, సమ అవకాశం, భద్రత, గౌరవప్రదమైన జీవితం ఐదు అంశాలపై చర్చించుకోవడానికి ఈ వేదిక ఉపయోగపడాలని, మహిళ అంటే ఓర్పు, సహనం, శక్తి, నిబద్ధత, సామర్థ్యం, అంకితభావం, ఆత్మాభిమానం, ప్రేమ, బాధ్యత ఇవన్నీ కలగలిపిన అందమైన వ్యక్తిత్వం గల మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతున్నామని అన్నారు.
నంద్యాల జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఈ వేడుకలు ఎంతో ఘనంగా నిర్వహించాలనే ఉద్దేశంతో అన్ని జిల్లాల్లో పెద్ద ఎత్తున చేపట్టి అన్ని రంగాల్లో మహిళా సాధికారతకు పట్టంకడు తోందన్నారు. ప్రతి ఇంటి నుండి ఒక పారిశ్రామిక వేత్త వచ్చి దేశ, రాష్ట్ర భవిష్యత్తుకు పునాదులు వేయాలన్నారు. ఈ సందర్భంగా బ్యాంకు లింకేజీ కింద 6880 మహిళా సంఘాల సభ్యులకు 74.93 కోట్ల రూపాయలను పంపిణీ చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఓపెన్ నెట్వర్క్ డిజిటల్ సర్వీస్ ద్వారా 2455 మంది మహిళలు స్వయం ఆధారిత ఉపాధి ఉత్పత్తులను అందిస్తున్నామన్నారు. ఎంఎస్ఎంఈ కింద 37 మంది మహిళలకు గ్రౌండింగ్ యూనిట్లు, పీఎంఎజెఎవై క్రింద 69 మహిళలకు ఉత్పత్తి యూనిట్లను పంపిణీ చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. మెప్మా ద్వారా 6100 మహిళలకు బ్యాంక్ లింకేజీ రుణాలు, ట్రయాంగిల్ సర్వీస్ ప్రొవైడర్స్ ద్వారా



389 మంది మహిళలకు సర్వీసులు, 510 మంది మహిళలకు జీవనోపాధి యూనిట్లు మంజూరు చేశామన్నారు. అలాగే నేషనల్ అప్రెంటిషిప్ ట్రైనింగ్ స్కీం ద్వారా 2069 మంది మహిళలు లబ్ధి పొందారన్నారు. పీఎం విశ్వకర్మ పథకం కింద 68 మంది మహిళలు, పీఎంఈజిపి పథకం కింద 5 మంది మహిళలకు రుణాలు మంజూరు చేశామన్నారు. మైనారిటీ, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ద్వారా 315 కుట్టుమిషన్లను, చదువుకొని ఖాళీగా ఉన్న మహిళలకు స్వయం ఉపాధి కోసం 929 మందికి ఉపాధి పనులు కల్పించామని కలెక్టర్ వివరించారు.
అంతకుముందు ఆవరణలో ఏర్పాటుచేసిన ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులు, మహిళా సంఘాల చేతివృత్తుల వస్తువుల ప్రదర్శనశాలలను కలెక్టర్ ఎంపీ పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. మహిళలు, విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక, సాంప్రదాయ నృత్యాలు ప్రేక్షకులను అలరించాయి. ఈ వేడుకల్లో నంద్యాల జిల్లా జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్, యూనియన్ బ్యాంక్ రీజనల్ మేనేజర్ నరసింహారావు, జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

# అహోబిల నరసింహస్వామి ఆశీస్సులు ప్రజలందరికీ కలగాలి

-మూలసాగరంలో బండి తిరునాల వేడుకలు. -నంద్యాల జిల్లా బిజెపి అధ్యక్షులు అభిరుచి మధు.





ఆంధ్ర ప్రగతి నంద్యాల మార్చి 08:
రాష్ట్రంలోని ప్రజలందరికీ అహోబిల నరసింహస్వామి ఆశీస్సులు ప్రజలందరికీ కలగాలని నంద్యాల బిజెపి జిల్లా అధ్యక్షులు అభిరుచి మదు పేర్కొన్నారు.నంద్యాల పట్టణం మూలసాగరం లో గ్రామ నాయకులు లక్ష్మి రెడ్డి,ఉపేంద్ర నాథ్ రెడ్డి,స్వామి రెడ్డి ఆహ్వానం మేరకు నంద్యాల బిజెపి జిల్లా అధ్యక్షులు అభిరుచి మధు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రతి ఎడది అహోబిలం నరసింహస్వామి బ్రహ్మోత్సవాలకు ములసాగరంలో దేవుడి బండి ఊరేగింపు జరుగుతుంది.ఊరేగింపుకు వచ్చిన ఆయనకు ఘన స్వాగతం పలికారు.బండి తిరునాలకు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని ఇంటింటికీ తిరిగి బ్రహ్మోత్సవాలు సందర్భంగా ఏర్పాటు చేసే అన్నదానానికి ప్రతి ఒక్కరూ వారి శక్తి కొద్దీ కానుకలు సమర్పించుకున్నారు.ఈ సందర్భంగా ఆయన పొట్టేళ్ల మొక్కుబడి తీర్చుకొని బండి వెంట ఇంటింటికీ తిరిగారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలు అందరికీ అహోబిలం నరసింహస్వామి ఆశీస్సులు ప్రజలు అందరికీ కలగాలని అన్నారు.అహోబిల నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు కన్నుల పండుగగా జరుగుతాయన్నారు.బ్రహ్మోత్సవాలకు అన్ని రాష్ట్రాల నుంచి ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొంటారని అన్నారు.బ్రహ్మోత్సవాల్లో స్వామి వారి అలంకరణలు,డోలు,సన్నాయి వాయిద్యాలు,వేద మంత్రాలు కనులార విందం కలిగిస్తాయని





అన్నారు.ప్రతి ఏటా ఆనవాయితీగా మూలసగరం లో బండి తిరునాళ్ జరుగుతుందని ప్రతి ఇంటి నుంచి స్వామి వారి బ్రహ్మోత్సవాలకు తోచినంత సహాయం చేయడం ఈ ప్రాంత ప్రజల అదృష్టం అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉపాధి హామీ, వ్యవసాయ కార్మికుల డిమాండ్ల సాధనకై మార్చి 12న మహా ధర్నా కు అధిక సంఖ్యలో హాజరు కావాలి ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘంపిలుపు.



ఆంధ్ర ప్రగతి నంద్యాల మార్చి 08:
మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో100 రోజులు ఉపాధి పని పూర్తి చేసుకున్న గ్రామీణ పేదలకు అదనంగా పని దినాలు సమ్మర్ అలవెన్స్, అన్పేస్లిప్ లు పెండింగ్ బిల్లులు ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష లు, నాగేశ్వరావు సిఐటియు జిల్లా కార్యదర్శి వెన్న, బాలవెంకట్ లు అన్నారు. శనివారం నంద్యాల మండల పరిధిలోని చాపిరేవుల,పందురంగాపురం గ్రామలలో ఉపాధి పనులు చేస్తున్న ఉపాధి కూలీల దగ్గరికి వెళ్లి వారి సమస్యలను తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో రెండు కోట్ల మంది పేదలు గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్నారన్నారు. వీరికి సొంత ఆస్తులు లేక చదువుకున్న వారికి ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు లేక నిత్యం పొట్టకూటికోసం ఏ పని దొరుకుతే ఆ పనికి డిగ్రీ, పీజీ చదువుకున్న నిరుద్యోగులు ఆటో, భవన నిర్మాణ ఉపాధి పనులకు వెళ్తున్నారన్నారు. ఆ పనుల్లో కూడా పోటీ పెరిగే చేతునిండా పని దొరకక సుదూర ప్రాంతాలకు వలసలు పోతున్నారన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వలసలను నివారించి ఉపాధి హామీ పని 200 రోజులకు పెంపు చేయాలన్నారు. వలస కార్మికులకు ఉచితంగా రవాణా సౌకర్యం, బియ్యం, గ్యాస్ బండ అందించాలన్నారు. ప్రమాదంలో చనిపోయిన కుటుంబాలకు రూ.25 లక్షల నగదు, రెండెకరాల భూమి ఇవ్వాలన్నారు. ఉపాధి కూలీల సమస్యల పరిష్కారానికి మార్చి 12వ తేదీన విజయవాడలో మహాధర్నా నిర్వహించడం జరుగుతుందని అధిక సంఖ్యలో ఉపాధి కూలీలు పాల్గొని జయప్రదం చేయాలని: పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధి కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికుల సమస్యలపై జరిగే మహా ధర్నాను జయప్రదం చేయండి.




ఆంధ్ర ప్రగతి నంద్యాల మార్చి 08: రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ వర్కర్స్ సమస్యలపై ఈనెల 11వ తేదీ చలో విజయవాడ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి డి శ్రీనివాసులు మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓబులేసు పట్టణ అధ్యక్షులు రంజిత్.పట్టణ కార్యదర్శి ప్రతాఫ్.సహాయ కార్యదర్శి. శివరాం. ఉపాధక్షుడు. మస్తాన్.పిలుపు నిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వము మున్సిపల్ రంగంలో కాంట్రాక్టు విధానాన్ని ప్రవేశ పెట్టేందుకు ప్రయత్నిస్తున్నదని దీనిని వెంటనే ఉపసంహరించుకుని మున్సిపల్ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం చెల్లించి రెగ్యులర్ చేయాలని అనేక సంవత్సరాల నుంచి పెండింగ్లో ఉన్న పీఎఫ్ ఎస్ ఐ సమస్యలు పరిష్కరించాలని పెరిగిన ధరలకు అనుకూలంగా కనీస వేతనం 35 వేల రూపాయలు ఇచ్చి విధుల్లో మరణించిన కుటుంబాలకు ఎక్సగేసియా చెల్లించి ఉద్యోగ భద్రత కల్పించాలని ఈనెల 11 విజయవాడలో జరుగు ధర్నాలో మున్సిపల్ కార్మికులు కదం తొక్కి జయప్రదం చేయాలని పై నాయకులు పిలుపునిచ్చారు.

# టీడీపీ కార్యాలయంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు.



-మహిళలకు అన్ని విధాల అండగా ఉన్న పార్టీ టీడీపీ.

-మహిళలకు ఆస్తిలో హక్కు కల్పించిన ఘనత టీడీపీకే దక్కుతుంది.

-ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్.







ఆంధ్ర ప్రగతి నంద్యాల మార్చి 08:
మహిళలకు ఆస్తిలో హక్కు కల్పించి వారికి అండగా నాడు అన్న ఎన్టీఆర్ ఉంటే... నేడు మహిళలకు సరైన ప్రోత్సాహం ఇచ్చి అన్ని విధాలా పెద్దన్నలా టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ఉన్నారని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అన్నారు. శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని నంద్యాల టీడీపీ కార్యాలయంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మహిళా నాయకురాల చేత కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ మహిళలను గౌరవించే పార్టీ తెలుగు దేశం పార్టీ అని మహిళలను అన్ని విధాల ప్రోత్సహించి, అన్ని రంగాల్లో ఉన్నత శిఖరాలు అధిరోహించేలా పార్టీ కృషి చేస్తుందన్నారు. తెలుగు దేశం పార్టీలో అనేక మంది మహిళా నాయకులను రాజకీయంగా టీడీపీ అధినేత చంద్రబాబు ప్రోత్సహించారన్నారు. అసెంబ్లీ తొలి స్పీకర్ గా మహిళకు స్థానం కల్పించిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందని తెలిపారు. మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని... వారిని ప్రోత్సహిస్తే మరిన్ని విజయాలు సాధిస్తారని పేర్కొన్నారు. మహిళలకు ఎల్లవేలలా అండగా ఉండే తెలుగుదేశం పార్టీని ఆదరించాలన్నారు. అనంతరం టీడీపీ మహిళ నాయకురాలకు శాలువా కప్పి సన్మానించారు.

## ఆళ్లగడ్డ డిఎస్పి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం.



ఆంధ్ర ప్రగతి నంద్యాల మార్చి 08: అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని ఆళ్లగడ్డ సబ్ డివిజన్ పోలీస్ వారి ఆధ్వర్యంలో డీఎస్పీ కే ప్రమోద్ ఆధ్వర్యంలో ఆళ్లగడ్డ టౌన్ లోని కడప రోడ్డు వైపు ఉన్న మహాలక్ష్మి ఫంక్షన్ హాల్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలను ఘనంగా జరిగాయి. సభా వేదికగా డి.ఎస్.పి ప్రమోద్ సైకాలజిస్ట్ తిరుపతి ఐఐటి నీరజ టౌన్ ఎస్ఐ షేక్ నగీనా అపుస్మ ఆళ్లగడ్డ నియోజకవర్గం అధ్యక్షులు టి అమీర్ భాష డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాల ప్రిన్సిపాల్ పిరదోస్ అంజుమ్ వైస్ ప్రిన్సిపాల్ శారా మేరీ విజయ్ కుమారి వృక్షయజ్ఞం సేవ కమిటీ అధ్యక్షురాలు లావణ్య పాల్గొని సందేశాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆళ్లగడ్డ పోలీస్ సబ్ డివిజన్ మహిళా ఉద్యోగులు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు కోసం వ్యాసరచన పోటీలు చిత్రలేఖనం పోటీలు వకృత్వ పోటీల విజేతలైన విద్యార్థులకు డీఎస్పీ సార్ బహుమతి ప్రధానం చేశారు. పోలీస్ మహిళా ఉద్యోగులకు సర్టిఫికెట్స్ గిఫ్ట్ బహుమతి ప్రధానం చేశారు. మహిళలకు శాలువతో పూలమాలతో డిఎస్పి ప్రమోద్ సన్మానం చేశారు. ఈ సందర్భంగా సభ ఆవరణలో భారత స్వాతంత్ర పోరాటంలో పాల్గొన్న మహిళల చిత్రపటాలు క్రీడారంగంలో రాణించిన చిత్రపటాలు భారతదేశంలో ఆదర్శంగా మార్గదర్శకంగా స్ఫూర్తిగా ఉన్న ఆదర్శ మహిళలను చిత్రపటాల స్టాల్స్ ను ప్రదర్శించడం జరిగింది. ఈ సందర్భంగా సభను ఉద్దేశించి డిఎస్పి కె ప్రమోద్ మాట్లాడుతూ.. అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ భారతదేశం అంటే భారత మాత ఒక తల్లి స్వరూపం స్త్రీలు సృష్టికి మూలం ఇండియన్ సొసైటీలో ఉమెన్ పిల్లర్ తెలుపుతూ భారతదేశంలో చాలా రంగాలలో మహిళలు రాణిస్తున్నారని తెలుపుతూ మహిళ సాధికారతకు మార్పు అన్నది మొదట కుటుంబ వ్యవస్థలో అబ్బాయిలు అమ్మాయిలు సమానంగా ఒకే రీతిలో చూడటం చదువు విషయంలో గానీ ఏ విషయంలో అయినా అసమానతలు లేకుండా చూడాలన్నారు. విద్యాసంస్థల్లో ఉపాధ్యాయులు అబ్బాయిల అమ్మాయిల విషయంలో ఆలోచన పరిధిని గమనించి మంచి వైపు నడిపించి జనరల్ ఈక్వాలిటీ భావనను పెంపొందించి సమాజానికి ఉత్తమ పౌరులను అందించాలి నేటి బాలికలైన విద్యార్థులు రేపటి మహిళలు కావున వారికి మనోధైర్యం ఆత్మవిశ్వాసం లక్ష్యం జీవితములో సాధించాలన్న భావన పెంపొందించాలి.

## హిందుత్వమంటే ఆత్మస్వరూప జ్ఞానమే.

### -డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, తితిదే.



**ఆంధ్ర ప్రగతి పగిడాల మార్చి 08:** హిందుత్వమంటే నిత్యము, శాశ్వతము అయిన ఆత్మస్వరూపాన్ని తెలుసుకోవడమేనని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో మంగళవారం ప్రారంభమైన ధార్మిక ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాల ముగింపు సందర్భంగా గోపూజ మరియు కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన ధార్మిక సభా కార్యక్రమంలో వారు ప్రసంగించారు. మూడు రోజులపాటు శ్రీమద్రామాయణం, మహాభారతం, భగవద్గీతలపై ఎస్.భానోజీరావు చేసిన ధార్మిక ప్రవచనాలు, స్థానిక భజన మండలిచే భజనలు భక్తులను ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సిరిగిరి సుజాత, ఉమ్మడి కర్నూలు జిల్లా విశ్రాంత జిల్లా వైద్య అధికారి డాక్టర్ మోక్షేశ్వరుడు, మండల ఆరోగ్య పర్యవేక్షకులు అశ్వాటి రాముడు, జిల్లా ధర్మ ప్రచార మండలి సభ్యులు అంబటి శివశంకర్ రెడ్డి, గ్రామ సత్సంగ సభ్యులు కొమారి ఆంజనేయులు, ఎల్. మద్దిలేటి గౌడ్, కె.వెంకటేశ్వర్లు, శరబన్న, తూర్పాటి సామన్న, నరేంద్ర గౌడ్, కాశయ్యాచారి, యం.స్వామన్న, తిరుపతయ్య, రాముడు గౌడ్, ఆదినారాయణ, లక్ష్మీగౌడ్, నారాయణ గౌడ్, గోవిందు, లక్ష్మరాముడుతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.ం

## వాల్మీకులను ఎస్టీ జాబితాలో సహించేది లేదు.



ఆంధ్ర ప్రగతి నంద్యాల మార్చ్ 08:రాష్ట్రంలోని వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చితే సహించేది లేదని ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ బాలు నాయక్ హెచ్చరించారు. శనివారం నంద్యాల జిల్లా కేంద్రంలోని బంజారా సేవా సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఈనెల 5వ తేదీన రాష్ట్ర అసెంబ్లీ సమావేశాల్లో పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి వాల్మీకులను ఎస్టీ జాబితాల చేర్చాలని చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి ఈ అంశంపై వాల్మీకులకు మద్దతు తెలుపుతూ ఢిల్లీలో కేంద్రమంత్రి అమీషాకు వినతిపత్రం ఇవ్వడం గిరిజనులకు అన్యాయం చేయడమేనని మండిపడ్డారు. రాష్ట్రంలోని గిరిజనుల సంక్షేమానికి పాటుపడకుండా ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తున్నారని దుయ్యబట్టారు. వాల్మీకులకు మద్దతుగా గత వైసీపీ ప్రభుత్వం జీవో 52 ను ప్రవేశపెట్టి ప్రవేశ పెట్టడంతో దాని రద్దుకై రాష్ట్రవ్యాప్తంగా గిరిజనులు పోరాటాలు చేసి ఆ జీవోను రద్దు చేయడం జరిగిందని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో ఎరుకల సంఘం రామచంద్రుడు. ఏఐ బివిఎస్ రాష్ట్ర నాయకులు బీలావత్ శంకర్ నాయక్. దుమావత్ స్వామి నాయక్. విక్రమ్ సింహ నాయక్. జిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు రాజు నాయక్. నాసరి సుంకన్న. జిపిఎస్ కార్యదర్శి . రవి నాయక్. డి జి ఎస్ ఎస్ రాష్ట్ర అధ్యక్షులు మల్లేష్ నాయక్. లాయర్ అశోక్ నాయక్. నాగార్జున. తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# వక్ఫ్ బిల్లుకు వ్యతిరేకంగా ఓటు వేయాలని

## నంద్యాల ఎంపీ కి వినతిపత్రాన్ని ఇచ్చిన ముస్లిం జేఏసీ.





ఆంధ్ర ప్రగతి నంద్యాల మార్చి 08:
నంద్యాల పట్టణంలోని ఎల్ కే ఆర్ ఫంక్షన్ హాల్ లో నంద్యాల ఎంపీ శ్రీమతి శబరి ని కలిసి వారికి మొదట అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు, అభినందనలు తెలిపి వారిని షాలువతో ఘనంగా సత్కరించి, ఖురాన్ గ్రంథాన్ని బహుకరించారు. పిమ్మట వారు మార్చ్ 10 వ తేదీన పార్లమెంట్ లో ప్రవేశపెట్టబోయే వక్ఫ్ ( సవరణ) బిల్లు 2024 కు వ్యతిరేకంగా ఓటువేయాలని కోరుతూ వారికి వినతి పత్రాన్ని ఇచ్చారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నంద్యాల పార్లమెంటరీ నియోజకవర్గ ప్రజలుగా, సమాజ హితాన్ని మరియు న్యాయాన్ని కాపాడే ఎంపీ గారి నిబద్ధతను తాము ఎల్లప్పుడూ అభినందిస్తున్నామని.
ప్రస్తుతం పార్లమెంటులో మార్చి 10, 2025న ప్రవేశపెట్టబోయే వక్ఫ్ (సవరణ) బిల్లు, 2024 పై తాము తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నామని. ఈ బిల్లు ముస్లిం సమాజం మరియు వక్ఫ్ ఆస్తుల పరిపాలనపై ప్రతికూల ప్రభావాన్ని చూపేలా వుందని.
నంద్యాల నియోజకవర్గంలోని ముస్లిం సమాజం ఎంపీ నాయకత్వంపై అపారమైన విశ్వాసాన్ని కలిగి వుందని. ఎంపీ పార్లమెంటులో తమ హక్కుల పరిరక్షణ కోసం గళమెత్తుతారని నమ్ముతున్నామని. కావున, వక్ఫ్ (సవరణ) బిల్లు, 2024కి వ్యతిరేకంగా ఎంపీ గారు తన ఓటు వేయాలని, అలాగే వక్ఫ్ నిబంధనల్లో ఏవైనా మార్పులు చేయాల్సి వస్తే, ముస్లిం సమాజం తో సంపూర్ణంగా చర్చించి, వారి అంగీకారంతోనే చేయాలని, ఎంపీ గారే స్వయంగా సమర్థించాలని కోరుతున్నామని.
ఎంపీ గారి మద్దతుతో, తాము మతపరమైన తమ సంపదను రక్షించుకోవచ్చని నమ్ముతున్నామని, ఎంపీ సహాయానికి తాము ఎల్లప్పుడూ కృతజ్ఞులుగా వుంటామని అన్నారు. ఎంపీ శబరి గారు సానుకూలంగా స్పందిస్తూ తాము తమ పూర్తి మద్దతు ఇస్తామని కేవలం తమ పార్టీ అడ్డుకోవడం వల్లనే నేడు ఈ బిల్లు జెపిసి కి వెళ్లిందని అన్నారు. వారు మాట్లాడుతూ దేశంలో యావత్ ముస్లిం సమాజం ఈ బిల్లుకు వ్యతిరేకంగా ఐదు కోట్ల ఈమెయిల్లు పంపించిందని, ఇటీవల మన రాష్ట్రంలోనూ ఈ బిల్లుకు వ్యతిరేకంగా కడపలో 5 లక్షల మందితో సదస్సు ఏర్పాటు చేశారని, జమాఅతె ఇస్లామీ హింద్ ఆధ్వర్యంలో యాభైవేల మందితో విజయవాడాలో గొప్ప సదస్సు,నంద్యాలలో కూడా ఎస్ డి పి ఐ పార్టీ ఆధ్వర్యంలో సదస్సు ఏర్పాటు చేశారని, నేడు ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు ఆధ్వర్యంలో విజయవాడాలో మహాధర్నా నిర్వహించ బడుతుంది,ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ల పార్టీ ఎంపీ ల వ్యతిరేక ఓట్లతో ఈ బిల్లు వీగిపోయేలా చేసే శక్తి ఉన్నదని, కావున సమస్త ముస్లిం సమాజ శ్రేయస్సు కోరి వారు ఈ బిల్లుకు వ్యతిరేకంగా నిర్ణయం చేసుకోవాలని కోరారు. ఈ బిల్లుకు మద్దతు ఇచ్చే పార్టీలను ముస్లిం సమాజం ఎప్పటికి క్షమించదని హెచ్చరించారు. సమాజంలో పేదరికం, నిరక్షరాస్యత,అధిక ధరలు, నిరుద్యోగం, రైతులకు గిట్టుబాటు ధర లేక ఆత్మహత్యలు, ప్రభుత్వాస్తులు కార్పొరేటీకరణ, స్త్రీలకు రక్షణ కరువైన, విద్వేషాలు పెచ్చరిల్లడం లాంటి సమస్యలను పక్కదోవ పట్టించడానికి, ముస్లిం వక్ఫ్ ఆస్తులను కార్పొరేట్ సంస్థలకు అర్పించుకోవడానికి, ఇప్పటికే అన్ని రంగాలలో ఎస్సీ, ఎస్టీల కన్నా అన్ని రంగాలలో వెనుకబడి ఉన్న ముస్లింలను అధోగతి పాలు చేయడానికి బిజెపి ప్రభుత్వం ఈ బిల్లును తీసుకుని వస్తుందని, కావున అభ్యుదయవాదులు, సెక్యులర్ వాదులు, ప్రజాస్వామ్యవాదులు , దీనికి వ్యతిరేకంగా గళమెత్తాలని కోరారు. ఈ కార్యక్రమం లో నంద్యాల ముస్లిం జేఏసీ ఎగ్జిక్యూటివ్ బాడీ మెంబర్లు, బిల్డర్ అబ్దుల్లా,కోహినూర్ మహబూబ్ బాషా, టిడిపి మునీర్ అహ్మద్, టిడిపి సర్దార్. ఫరూక్, ఎస్ డి పి ఐ కలాం, కరిముల్లా, ప్రైవేట్ లెక్చరర్స్ అసోసియేషన్ ప్యారా రసూల్, గోల్డ్ స్మిత్ ఫయాజ్, మార్కెట్ హర్షద్,మిల్లి కౌన్సిల్ ఉస్మాన్ ,మహబూబ్ బాషా, తెలుగు దాయి అలీ, సౌదాగర్ సయ్యద్ అసదుల్లా, జబీవుల్లా, ఇందాతుల్లా, సయ్యద్ ఉబేదుల్లా, నూర్ భాషా, మజీద్ ఖాన్.తదితరులు పాల్గొన్నారు.

## ఐఎంఏ అంతర్జాతీయ మహిళా దినోత్సవ పురస్కారాల ప్రదానం.

**-ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం.**

**-పురస్కారాలు అందుకున్న రజియా సుల్తానా, డాక్టర్ శ్రీదేవి, విజయ్ కుమారి, రత్నలక్ష్మి, వెంకటేశ్వరి.**

**-సత్వర కార్యచరణ లక్ష్యంతో మహిళల సమగ్ర అభివృద్ధి : వక్తలు**



ఐఎంఏ అంతర్జాతీయ మహిళా దినోత్సవ పురస్కార గ్రహీతలు
రజియా సుల్తానా, డాక్టర్ శ్రీదేవి, విజయ కుమారి, రత్న లక్ష్మీ, వెంకటేశ్వరి లతోనంద్యాల వైద్యులు

ఆంధ్ర ప్రగతి నంద్యాల మార్చి 08:
భారతీయ వైద్య సంఘం నంద్యాల శాఖ ఆధ్వర్యంలో స్థానిక రామకృష్ణ పిజి కళాశాల ఆడిటోరియంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. ఐఎంఏ నంద్యాల శాఖ అధ్యక్షులు డాక్టర్ మధుసూదనరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలోరామకృష్ణ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ రామకృష్ణారెడ్డి, ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ ముఖ్య అతిథులుగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ఉత్సవాలు ప్రారంభించారు. ఐఎంఏ అంతర్జాతీయ మహిళా దినోత్సవ పురస్కారాలను ఆర్టీసీ రీజినల్ మేనేజర్ రజియా సుల్తానా, నంద్యాల ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీదేవి,ఫిజికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ విజయ కుమారి, నీటిపారుదల శాఖ అసిస్టెంట్ ఇంజనీరు మరియు కవయత్రి రత్నలక్ష్మి,సంఘమిత్ర ద్వారా సామాజిక సేవలు అందిస్తున్న వెంకటేశ్వరి లను శాలువ, పూలమాల, జ్ఞాపిక, పురస్కార ప్రశంసాపత్రం అందజేసి ఘనంగా సత్కరించారు.
ఈ సందర్భంగా పురస్కార గ్రహీతలు మాట్లాడుతూ సత్వర కార్యచరణ ద్వారా మహిళల సమగ్ర అభివృద్ధి ధ్యేయంగా ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. డాక్టర్ రవి కృష్ణ,డాక్టర్ మసూదనరావు,డాక్టర్ సహదేవుడు మాట్లాడుతూ మహిళలు నేడు అన్ని రంగాలలో ఉన్నత స్థాయికి చేరుకుంటున్నారని, మహిళల అభివృద్ధి దేశ పురోగతికి కీలకమన్నారు. మహిళల అభివృద్ధి తో పాటు మహిళల రక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐఎంఏ మహిళా విభాగం కార్యదర్శి డాక్టర్ లక్ష్మీ సౌజన్య, ఐఎంఏ రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యులు డాక్టర్ వసుధ,డాక్టర్ హరిత,మహిళా విభాగం నంద్యాల శాఖ కార్యదర్శి డాక్టర్ అనూష, మిషన్ పింక్ హెల్త్ కార్యదర్శులు డాక్టర్ సుసుమ, డాక్టర్ శైలజ, సీనియర్ వైద్యులు డాక్టర్ కార్తీకి, డాక్టర్ సత్యశివసుందరి, డాక్టర్ నాగరేఖ,డాక్టర్ లలిత, డాక్టర్ శిల్పా, డాక్టర్ శశి కిరణ్,డాక్టర్ తనూజ, డాక్టర్ ఆరీఫా బాను,డాక్టర్ జాస్మిన్ సుల్తానా, రామకృష్ణ విద్యా సంస్థల అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ ప్రగతి,డాక్టర్ రామకృష్ణారెడ్డి, డాక్టర్ రవి కృష్ణ, ,డాక్టర్ మధు సూచనరావు,డాక్టర్ సహదేవుడు, నంద్యాల ఐఎంఏ కార్యదర్శి డాక్టర్ పనిల్, రామకృష్ణ విద్యా సంస్థల డైరెక్టర్ హేమంత్ రెడ్డి, కళాశాల విద్యార్థినులు పాల్గొన్నారు.

## ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ మహిళా దినోత్సవం.





అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమంలో ప్రసంగిస్తున్న కౌన్సిలర్ జైనబి

ఆంధ్ర ప్రగతి నంద్యాల మార్చి 08: నంద్యాల పట్టణంలోని నడిగడ్డలోని మాస్టర్ పబ్లిక్ స్కూల్ ఆవరణంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని స్కూల్ కరస్పాండెంట్, నంద్యాల రెడ్ క్రాస్ చైర్మన్ సతీమణి హలిమ నేతృత్వంలో ఘనంగా నిర్వహించడం జరిగిందని రెడ్ క్రాస్ చైర్మన్ దస్తగిరి పర్ల తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ మహిళా వైద్యులు డాక్టర్ అరుణకుమారి, ప్రముఖ మానసిక వైద్యాలు డాక్టర్ ఆరిఫా భాను, రోటరీ ఇన్నర్ వీల్ చైర్మన్ విజయ, మాజీ చైర్మన్ వసుంధర, ఆత్మీయ సేవా సమితి వ్యవస్థాపకురాలు స్వాతి, కౌన్సిలర్లు జైనాభి, సన్నల అనూష, రెడ్ క్రాస్ చైర్మన్ దస్తగిరి పర్ల , ఆర్ఆర్ఆర్ వ్యవస్థాపకుడు సాయిరాం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.
ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో మహిళలని ఘనంగా సన్మానించడం జరిగింది. శ్రమ పరంగా, వేతన పరముగా, విద్యా పరంగా, సామాజిక పరముగా స్త్రీల కు సమన్యాయం అందాలనే లక్ష్యం తో ఎన్నో పోరాటాల ద్వారా సాధించిన దినోత్సవం అంతర్జాతీయ మహిళా దినోత్సవం అని వక్తలు తెలిపారు. అలాగే ప్రస్తుత పరిస్థితుల్లో తల్లితండ్రులు మనకు ఇచ్చిన స్వేచ్ఛను నిర్లక్ష్యం చేయకుండా విద్యాపరంగా, ఆర్థిక పరముగా ఎదిగేందుకు క్రమశిక్షణ తో కూడిన జీవితముతో ఇప్పటినుండి తగిన ప్రణాళిక లను సిద్ధం చేసుకోవాలన్నారు.

# జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు.




ఆంధ్ర ప్రగతి నంద్యాల క్రైమ్ మార్చి 08:

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని కర్నూల్ రేంజ్ డిఐజి శ్రీ కోయ. ప్రవీణ్, నంద్యాల ఇంచార్జి ఎస్పి విక్రాంత్ పాటిల్ ఆదేశాలమేరకు నంద్యాల అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ఎన్. యుగంధర్ బాబు సూచనలతో జిల్లా పట్టణ కేంద్రంలోని రాజారెడ్డి కన్వెన్షన్ హాల్ నందు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నంద్యాల సబ్ డివిజన్ అడిషనల్ ఎస్పీ మంద జావళి ఆల్ఫోన్స్ , జిల్లా సాయుధబలగాల అడిషనల్ ఎస్పీ జి.చంద్రబాబు, ఇంటర్మీడియట్ ఎగ్జామ్స్ అధికారి సునీత, నిర్మల జయరాం హాజరై ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో గత వారం రోజులుగా వివిధ పాఠశాలల్లో మహిళ సాధికారిక గురించి వ్యాసరచన ,వకృత్వ, చిత్రలేఖనం మొదలగు పోటీలలో మొదటి,రెండవ,తృతీయ బహుమతులు సాధించిన విద్యార్థినులకు ముఖ్య అతిథుల చేతులమీదుగా బహుమతులు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ... అందరికీ అంతర్జాతీయ “మహిళా దినోత్సవ శుభాకాంక్షలు” తెలియజేశారు. స్త్రీలు ఎక్కడ పూజింపబడతారో అక్కడ దేవతలు నివసిస్తారని మన పురాణాలు చెబుతున్నాయి.

ప్రస్తుత సమాజంలో మహిళలు ప్రపంచ వ్యాప్తంగా అన్ని రంగాల్లో సత్తా చాటుతున్నారని, పురుషులతో సమానంగా స్త్రీలు కూడా విద్య, ఉద్యోగం, రాజకీయ, ఆర్థిక ,సామాజిక రంగాలలో రాణించాలని అభిప్రాయపడ్డారు.ప్రస్తుతం ఇక్కడ ఉన్న మహిళలు అటు కుటుంబాన్ని ఇటు ఉద్యోగాన్ని బ్యాలెన్స్ చేస్తూ జీవితంలో రాణించడం అనేది చాలా గొప్ప విషయమని అందుకు ఇక్కడున్న మహిళలందరికీ అభినందనలు తెలియజేశారు. కుటుంబ ఆర్థిక బారాన్ని సైతం స్త్రీ శక్తి మోస్తుందని, స్త్రీలు ఉన్నత శిఖరాలను చేరుకుని పురుషులతో తామేమీ తీసిపోమని చాటిచెబుతూ, ఎన్నెన్నో అద్భుతాలు సాధించడం స్త్రీ శక్తికి ఇది గర్వకారణం. సమాజంలో తమకంటూ ఒక గుర్తింపు తెచ్చుకొని కుటుంబం పట్ల అత్యంత శ్రద్ధగా బాధ్యతగా మెలిగేది స్త్రీయే అని అన్నారు.



భారతదేశంలో ముఖ్యమైన ఉన్నత పదవులలో మహిళలు ఉన్నారని ఇది స్త్రీ శక్తికి నిదర్శనం అని తెలియజేశారు.సమాజంలో ఆడవాళ్లకు రక్షణ కల్పించడానికి మనం ఎల్లప్పుడూ ముందుండాలని ఒక మహిళ ధైర్యంగా తమ రక్షణ కొరకు పోలీస్ స్టేషన్ కు వచ్చి కంప్లైంట్ ఇచ్చే విధంగా సమాజంలో మార్పు తీసుకొని రావాలని తెలియజేశారు.ప్రతి స్టేషన్ లో నిర్వహిస్తున్న ఉమన్ హెల్ప్ డేస్కులను ఎలాంటి ఆటంకం లేకుండా నిర్విరామంగా కొనసాగించాలని తెలియజేశారు.

ఇక్కడ ఈ సమయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకోవడానికి నంద్యాల మహిళా పోలీస్ స్టేషన్ అధికారులు వారి సిబ్బంది చేసిన కృషిని అభినందిస్తున్నామని తెలియజేశారు.






ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా హాజరైన నంద్యాల సబ్ డివిజన్ అడిషనల్ ఎస్పీ మంద.జావళి ఆల్ఫోన్స్ , జిల్లా సాయుధ బలగాల అడిషనల్ ఎస్పీ శ్రీ జి.చంద్రబాబు తో పాటు ఇన్స్పెక్టర్లు జయరాములు, రమేష్ కుమార్, కంబగిరి రాముడు మోహన్ రెడ్డి ,సూర్య మౌళి, సుధాకర్ రెడ్డి ,ఇస్మాయిల్ ,కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## స్ఫూర్తి సేవా సమితి ఆధ్వర్యంలో నిరుపేదల మహిళలకు చీరల పంపిణీ.



ఆంధ్ర ప్రగతి డోన్ మార్చ్ 08: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని స్ఫూర్తి సేవా సమితి ఆధ్వర్యంలో సంస్థ సభ్యులు దాతల సహకారంతో పట్టణంలో గల నిరుపేద మహిళలకు, రోజు వారి మహిళా కూలీలకు, లెప్రసి కాలనీ బాధిత మహిళలకు చీరలు పంపిణీ చేసి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మహిళా దినోత్సవం రోజున నిరుపేద మహిళలకు చీరలు పంపిణీకి సాయం అందించిన స్ఫూర్తి శ్రేయోభిలాషులు మెహతాజ్ షోరూం వారికి, పద్మశ్రీ టెక్స్ టైల్స్ వారికి, సిద్ధు శారీస్ వారికి, భువన టెక్స్ టైల్స్ వారికి ధన్యవాదములు తెలిపారు. పేద మహిళలకు చీరలు అందించి వారి మోముల్లో ఆనందం నింపిన స్ఫూర్తి సభ్యులను పలువురు పట్టణ ప్రజలు అభినందించారు. ఈ కార్యక్రమంలో స్ఫూర్తి మధు, భాస్కర్, చంద్ర, మోహన్ రెడ్డి, భాస్కర్ నాయుడు, వాల్మీకి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేటినుంచి శ్రీవారి సాలకట్ల తెప్పోత్సవాలు

తిరుమల,,మార్చి,8ఆంధ్ర ప్రగతి: శ్రీవారి సాలకట్ల తెప్పోత్సవాలకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. 9వ తేదీఆదివారం రాత్రి 7 గంటలకు తెప్పోత్సవాలు ప్రారంభమవుతాయి. 13వ తేది వరకు రాత్రి 7 నుంచి 8 గంటల వరకు స్వామి, అమ్మవార్లు పుష్కరిణిలో ఆనందవిహారం చేస్తారు. ఏటా ఫాల్గుణ మాసంలో శుద్ధ ఏకాదశినాడు ప్రారంభమయ్యే తెప్పోత్సవాలు పౌర్ణమి వరకు జరుగుతాయి. ఇందుకోసం ఇంజినీరింగ్ అధికారులు తెప్పను సిద్ధం చేసి విద్యుద్దీపాలతో సర్వాంగసుందరంగా తీర్చిదిద్దారు. స్వామి వారి పుష్కరిణిని అందంగా అలంకరించారు. తెప్ప చుట్టూ నీటి జల్లులు పడేలా ఏర్పాట్లు చేశారు. తెప్పోత్సవాల్లో అలంకరణ కోసం సంప్రదాయ పుష్పాలు, కట్ ఫ్లవర్స్ వినియోగిస్తారు.తెప్పోత్సవాల కారణంగా 9, 10వ తేదీల్లో సహస్రదీపాలంకారణ సేవ, మార్చి 11, 12, 13 తేదీల్లో ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకారణసేవను రద్దు చేశారు. తిరుమలలో తెప్పోత్సవాలు అత్యంత ప్రాచీనకాలం నుంచి జరుగుతున్నాయి. సాళువ నరసింహరాయలు క్రీ.శ 1468లో పుష్కరిణి మధ్యలో ‘నీరాళి మండపాన్ని‘ నిర్మించి తెప్పోత్సవాలకు అనువుగా తీర్చిదిద్దారు. క్రీ.శ.15వ శతాబ్దానికి చెందిన తాళ్లపాక అన్నమయ్య తిరుమల తెప్పోత్సవాలను గొప్పగా కీర్తించారు. వేసవి ప్రారంభంలో పున్నమి రోజుల నాటి వెన్నెల కాంతుల్లో చల్లని నీళ్లల్లో శ్రీ స్వామివారిని ఊరేగించే ఈ తెప్పోత్సవాలు భక్తులకు కనువిందు చేస్తాయి. తొలిరోజు సాయంత్రం సీత ,లక్ష్మణ, ఆంజనేయ సమేత శ్రీరామచంద్రమూర్తి, రెండో రోజు రుక్మిణీ సమేత శ్రీకృష్ణస్వామివారు మాడవీధులలో ప్రదక్షిణగా ఊరేగుతూ వచ్చి పుష్కరిణిలో తెప్పపై మూడు చుట్లు విహరిస్తారు. శ్రీదేవి, భూదేవి సమేత మలయప్పస్వామివారు తెప్పపై మూడో రోజు మూడు చుట్లు, నాలుగో రోజు ఐదు చుట్లు, ఐదో రోజు ఏడు చుట్లు విహరించి భక్తులను కటాక్షిస్తారు.

## మహిళా కానిస్టేబుల్‌కు సీమంతం

### ఆశ్చర్యానికి గురిచేసిన హోంమంత్రి అనిత

విజయనగరం,మార్చి,8ఆంధ్ర ప్రగతి:



ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత ఓ మహిళా కానిస్టేబుల్‌ను ఆశ్చర్యానికి, ఆనందానికి గురిచేశారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా అనిత.. విశాఖ జిల్లాలోని మహిళా కానిస్టేబుల్ రేవతి ఇంటికి వెళ్లారు. కానిస్టేబుల్ రేవతి, ఆమె కుటుంబసభ్యులను ఆప్యాయంగా పలకరించారు. అనంతరం రేవతికి ఘనంగా దగ్గరుండి సీమంతం చేశారు. దీంతో రేవతి భావోద్వేగానికి గురయ్యారు. మంత్రి వంగలపూడి అనిత అనుకోని అతిథిలా ఓ మహిళా హోంగార్డు ఇంటికి వెళ్లారు. విజయనగరం జిల్లా పోలీసు క్వార్టర్స్‌లో నివాసం ఉంటున్న సీనియర్ మహిళా హోంగార్డు ప్రమీల ఇంటికి వెళ్లి.. ఆమెకు మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. ప్రమీల, ఆమె కుటుంబసభ్యులతో కాసేపు ముచ్చటించిన హోంమంత్రి అనిత.. వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మహిళా హోంగార్డుకు చీర, పండ్లు అందజేశారు. మంత్రి వెంట ఎమ్మెల్యే అదితి విజయలక్ష్మి గజపతిరాజు ఉన్నారు.

# గిరిజన జాతి పై ప్రభుత్వ కుట్ర

**పుట్టపర్తి ఎమ్మెల్యే, నంద్యాల ఎంపీ గిరిజనులకు క్షమాపణ చెప్పాలి.**

**-ఆంధ్రప్రదేశ్ గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు రాజు నాయక్ డిమాండ్.**

**-పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి వ్యాఖ్యాలను వెనక్కి తీసుకోవాలి.**

**-వాల్మీకులే మాత్రం ఓట్లేసి గెలిపించారని భ్రమలో ఉన్నారా.?**

**-కులాల మధ్య చిచ్చు పెట్టడం కూటమి ప్రభుత్వానికి సరికాదు.**

**-గిరిజనులను కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేస్తే ఊరుకోం.**




**ఆంధ్ర ప్రగతి కర్నూలు మార్చి 08:**

బోయ వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చే ప్రతి పాదాన్ని అసెంబ్లీలో పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి వ్యాఖ్యలు చేయడం సరైనది కాదని, నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి అమిత్ షా కు వినతి పత్రం అందజేయడం ఎంతవరకు సమంజసమని ఆంధ్రప్రదేశ్ గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్ డిమాండ్ చేస్తూ గిరిజనులకు క్షమాపణ చెప్పాలన్నారు.శనివారం కర్నూలు పట్టణంలోని స్థానిక బంజారా ధర్మసేన సంఘ కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు అనంతరం మీడియాతో రాజు నాయక్ మాట్లాడుతూ రాష్ట్రంలో గిరిజనులకు కేవలం 7% మాత్రమే రిజర్వేషన్ ఉందని పుట్టపర్తి ఎమ్మెల్యే మరిచినట్టు ఉందన్నారు. స్వతంత్రం వచ్చి దాదాపుగా 75 సంవత్సరాలు గడిచిన అభివృద్ధికి ఆమడ దూరంలో నివసిస్తున్నారని, ఇప్పటికి గిరిజనులకు సరైన రోడ్డు సౌకర్యం లేక విద్యుత్తు లేక

విద్య మరియు తదితర కార్యక్రమాలకు కొంతమంది గిరిజనులు దూరంగా అడవి ప్రాంతంలో నివాసం ఉంటున్నారు. కాస్త కూసో విద్యను అభ్యసించిన వారు పట్టణాల్లో గ్రామాల్లో జీవనం కొనసాగిస్తున్నారు. గిరిజనుల హక్కులను కాలు రాస్తే సహించేది లేదని తేల్చి చెప్పారు ఇంకా అభివృద్ధికి నోచుకోని అనేక గిరిజన తండాలు గూడాలు ఉన్నాయని అలాంటి వారిలో ఆర్థికంగా రాజకీయంగా అన్ని విధాలుగా అభివృద్ధి చెందినటువంటి ఇతర కులస్తులను గిరిజన జాబితాలో చేరుస్తామంటే గిరిజనులు తీవ్రంగా అన్యాయానిక గురవుతారని గుర్తు చేశారు.

ఇలాంటి ఆలోచనలు ప్రతిపాదనలు మానుకుంటే బాగుంటుందని కూటమి ప్రభుత్వ ఎంపీ ఎమ్మెల్యేలకు హెచ్చరించారు. గిరిజనులు.గత ప్రభుత్వం కూడా ఇలాగే వాల్మీకులనుఎస్టీ జాబితాలో చేరుస్తామని చెప్పడంతో అనేక ఉద్యమాలు చేపట్టామని తెలిపారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం విషయాన్ని వెనక్కి తీసుకోవాలని లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు. పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఇతర కులస్తులను ఎస్టీ జాబితాలో చేర్చాలని ప్రతిపాదన అసెంబ్లీలో ప్రస్తావించడం చాలా బాధాకరమైన విషయం అని ఒక ఎమ్మెల్యే స్థానంలో ఉండి అందరికీ సమానంగా చూసే బాధ్యత ఎమ్మెల్యే పై ఉంటుంది అన్న విషయాన్ని కూడా ఆమె మర్చిపోయినట్టున్నారు. పుట్టపర్తిలో తమ గెలుపుకు కారణం గిరిజనులు కూడా ఉన్నారనే విషయాని ఆమె మర్చిపోవడం చాలా బాధాకరమైన విషయం అని తీవ్రంగా ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్థికంగా అభివృద్ధి చెందినటువంటి కులాలను ఎస్టీ జాబితాలో చేరిస్తే గిరిజనులు మరింత చితికిన పడే పరిస్థితి ఉందన్నారు. గిరిజనుల దృశ్యా ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం మంచి నిర్ణయం తీసుకోవాలన్నారు. గిరిజనులకు అన్యాయం జరగాలని చూస్తే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు చేపట్టి ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బంజారా ధర్మసేన రాష్ట్ర అధ్యక్షుడు రాజారాం నాయక్, ఆనంద్, లోకేష్, యేసు, శ్రీను నాయక్, మరియు తదితరులు పాల్గొన్నారు.

## పుట్టపర్తి ఎమ్మెల్యే గిరిజనులపై చేసిన వాక్యాలను వెనక్కి తీసుకోవాలి.

**-గిరిజనుల మనోభావాలను దెబ్బ తినే విధంగా ఉన్నాయి.**

**-నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి అమిత్ షాకు వినతి పత్రం ఇవ్వడం సరైనది కాదు.**




ఆంధ్ర ప్రగతి నంద్యాల మార్చి 08:


నంద్యాల పట్టణంలోని ఏఐబిఎస్ కార్యాలయంలో వివిధ గిరిజన సంఘాల నాయకులతో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. అనంతరం వివిధ సంఘాల నాయకులు మాట్లాడుతూ ఏఐబిఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్.కె బాలనాయక్ మాట్లాడుతూ రాష్ట్రంలో గిరిజనులకు కేవలం 7% మాత్రమే రిజర్వేషన్ ఉందని పుట్టపర్తి ఎమ్మెల్యే మరిచినట్టు ఉన్నారు. స్వతంత్రం వచ్చి దాదాపుగా 75 సంవత్సరాలు గడుస్తున్నా ఇప్పటికి గిరిజనులకు సరైన రోడ్డు సౌకర్యం లేక విద్యుత్తు లేక

విద్య మరియు తదితర కార్యక్రమాలకు కొంతమంది గిరిజనులు దూరంగా అడవి ప్రాంతంలో నివాసం ఉంటున్నారు. కాస్త కూసో విద్యను అభ్యసించిన వారు పట్టణాల్లో గ్రామాల్లో జీవనం కొనసాగిస్తున్నారు. ఇంకా అభివృద్ధికి నోచుకోని అనేక గిరిజన తండాలు గూడాలు ఉన్నాయని అలాంటి వారిలో ఆర్థికంగా రాజకీయంగా అన్ని విధాలుగా అభివృద్ధి చెందినటువంటి ఇతర కులస్తులను గిరిజన జాబితాలో చేరుస్తామంటే గిరిజనులు తీవ్రంగా అన్యాయానికి గురి అవుతారు ఇలాంటి ఆలోచనలు ప్రతిపాదనలు మానుకుంటే బాగుంటుందని గిరిజనులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.గత ప్రభుత్వం కూడా ఇలాగే వాల్మీకులనుఎస్టీ జాబితాలో చేరుస్తామని చెప్పడంతో అనేక ఉద్యమాలు చేపట్టామని తెలిపారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం విషయాన్ని వెనక్కి తీసుకోవాలని లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఇతర కులస్తులను ఎస్టీ జాబితాలో చేర్చాలని ప్రతిపాదన అసెంబ్లీలో ప్రస్తావించడం చాలా బాధాకరమైన విషయం అని ఒక ఎమ్మెల్యే స్థానంలో ఉండి అందరికీ సమానంగా చూసే బాధ్యత ఎమ్మెల్యే పై ఉంటుంది అన్న విషయాన్ని కూడా ఆమె మర్చిపోయినట్టున్నారు. పుట్టపర్తిలో తమ గెలుపుకు కారణం గిరిజనులు కూడా అన్న విషయానికి ఆమె మర్చిపోవడం చాలా బాధాకరమైన విషయం అని తీవ్రంగా ఆవేదన వ్యక్తం చేశారు. కొంతమంది మాత్రమే రాయలసీమ ప్రాంతంలో ఆర్థికంగా రాజకీయంగా మరియు అన్ని రంగాల్లో ఎంతో వెనుకబడి ఉన్నారని ప్రస్తావించడం చాలా బాధాకరమైన విషయం ఇది. అదేవిధంగా రాయలసీమలో ఉన్న గిరిజనుల పరిస్థితి కూడా ఏంటో ఒకసారి అసెంబ్లీలో మాట్లాడి ఉంటే ఎంతో బాగుండేదని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు..ఈ కార్యక్రమంలో ఎరుకల సంఘం రామచంద్రుడు. ఏఐ బిఎస్ రాష్ట్ర నాయకులు బీలావత్ శంకర్ నాయక్. దుమావత్ స్వామి నాయక్. విక్రమ్ సింహ నాయక్. జిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు రాజు నాయక్. నాసరి సుంకన్న. జిపిఎస్ కార్యదర్శి . రవి నాయక్. డి జి ఎస్ ఎస్ రాష్ట్ర అధ్యక్షులు మల్లేష్ నాయక్. లాయర్ అశోక్ నాయక్. నాగార్జున. తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# మీ అంచనాలను అందుకోలేనుకుంటే నా సినిమా చూడొద్దు : నాని




నా 16ఏళ్ల సినీ కెరీర్‌లో 'దయ చేసి ఈ సినిమా చూడండి' అని నేనెప్పుడూ అడిగింది లేదు. కానీ, ఈ చిత్ర విషయంలో ఆ మాట అడుగుతున్నా. ఎందుకంటే ఇలాంటి మంచి సినిమాని ప్రేక్షకులెవరూ మిస్సవ్వకూడదని నా కోరిక. ఇది మీ అంచనాలను అందుకోలేదు అనిపిస్తే రెండు నెలల్లో విడుద కానున్న నా 'హిట్ 3'ని ఎవరూ చూడొద్దు అని నాని అన్నారు. ఆయన సమర్పణలో ప్రియదర్శి ప్రధాన పాత్ర నటించిన చిత్రం 'కోర్ట్: స్టేట్ వర్సెస్ ఎ నోబడీ'. రామ్ జగదీశ్ తెరకెక్కించారు. ప్రశాంతి తిపిర్నేని నిర్మాత. హర్ష్ రోషన్, శ్రీదేవి జంటగా నటించారు. ఈ నెల 14న థియేటర్లలో విడుదల కానుంది. శుక్రవారం రాత్రి హైదరాబాద్‌లో జరిగిన ప్రీరిలీజ్ వేడుకలో ఈ చిత్ర ట్రైలర్‌ను నాని విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో దర్శకులు మోహనకృష్ణ ఇంద్రగంటి, నాగ్ అశ్విన్, ప్రశాంత్ వర్మ, శ్రీకాంత్ ఓదెల, శైలేశ్ కొలను, శౌర్యువ్ తదితరులు పాల్గొన్నారు. నాని మాట్లాడుతూ.. ఈ రోజుల్లో సినిమాల్లోకి దూరిపోయి.. అందులోని పాత్రలకు ఎమోషన్‌తో కనెక్ట్ అయిపోయి.. వాటితోపాటు నవ్వి, ఏడ్చి.. ఆ చిత్ర ప్రపంచం లోకి తీసుకెళ్లే కథలు బాగా తగ్గిపోయాయి. కానీ, అలాంటి అనుభూతిని 'కోర్ట్'తో నేను పొందగలిగా. ఇప్పుడా అనుభూతిని ప్రేక్షకులని పొందాలన్నది నా తాపత్రయం. ఎందుకంటే ఇలాంటి మంచి సినిమాని తెలుగు ప్రేక్షకులెవరూ మిస్సవ్వకూడదని నా కోరిక. అందుకే ఇంతగా బతిమలాడుతున్నా. సినిమా చూశాక ప్రతి ఒక్కరూ మంచి సినిమా చూశామనే గర్వంతో బయటకు వస్తారు. ఇది మీ అంచనాల్ని అందుకోలేదు అనిపిస్తే మరో రెండు నెలల్లో విడుదల కానున్న 'హిట్ 3'ని ఎవరూ చూడొద్దు. ఇంతకంటే బలంగా నేనేమీ చెప్పలేను. ఎందుకంటే దీనికన్నా 10రెట్లు ఎక్కువగా 'హిట్ 3'పై ఖర్చు పెట్టా. ఈ నెల 14 వరకే 'ఈ సినిమా చూడమని అందరికీ చెప్తా. ఆ తర్వాత నుంచి మీరే ఆ మాట ప్రతి ఒక్కరికీ చెప్తారు" అన్నారు.

# ఫుల్‌టైమ్ టాలీవుడ్‌కి జాన్వీకపూర్



రాజు తలచుకుంటే దెబ్బలకు కొదవా ఫ్యాన్స్ తలచుకుంటే ట్రెండింగ్‌కి కొదవా అన్నట్టుంది పరిస్థితి. నిన్నటి నుంచి ఏక్‌ధమ్ ట్రెండ్ అవుతూనే ఉన్నారు జాన్వీ కపూర్. ఇంతగా ట్రెండ్ కావడానికి బర్త్ డే సెలబ్రేషన్స్ మాత్రమే రీజనా.. అంటే.. అదేంటి గురూ అలా అంటున్నారు.. నెక్స్ట్ టాలీవుడ్‌ని ఏలేది ఆ అమ్మాయే అని అంటున్నారు ఫ్యాన్స్. చుట్టమల్లే చుట్టేసింది మన జాన్వీ కపూర్. మొన్న మొన్నటిదాకా బాలీవుడ్‌కే పరిమితమైనా.. ఏనాడూ ఆమెని పొరుగమ్మాయిలా చూడలేదు మనవాళ్లు. తెలుగు సినిమాలు చేసేయ్ అమ్మా అని బుజ్జగిస్తూనే ఉన్నారు. ఆ మాటలు విన్న శ్రీదేవి తనయ దేవరతో ఎంట్రీ ఇస్తే సినిమా బ్లాక్‌బస్టర్ టాక్ తెచ్చుకుంది. దేవరలో జాన్వీని చూసి మా తంగం అనుకున్నారంతా. దేవర సెకండ్ పార్టు కోసం ఆల్రెడీ 2026లో కాల్షీట్ కేటాయించేశారు ఈ బ్యూటీ. ఇప్పుడు మాత్రం రామ్‌చరణ్ సినిమా షూటింగ్‌తో యమా బిజీగా ఉన్నారు. ఈ సినిమా నుంచి వచ్చిన జాన్వీ లుక్ అదిరిందంటున్నారు అభిమానులు. ఆర్సీ 16 షూట్ కంప్లీట్ కాగానే అల్లు అర్జున్ – అట్లీ సినిమా యూనిట్‌తో జాయిన్ అవుతారట శ్రీదేవి తనయ. ఐకాన్ స్టార్ పక్కన అద్భుతమైన రోల్ కుదిరిందంటూ హ్యాపీగా ఉన్నారట జాన్వీ. డ్యాన్సుల్లో బన్నీని ఈక్వెల్ చేయడానికి ఇప్పటి నుంచే కాసింత స్పెషల్‌గా శ్రద్ధ పెడుతున్నారట. తెలుగులో ఒకటికి మూడు సినిమాలు చేతిలో ఉన్నాయి జాన్వీకి. ముగ్గురు లీడింగ్ హీరోల మూవీస్‌లో చేస్తున్నారు. సో, అడపాదడపా బాలీవుడ్ మూవీస్ చేసినా, ఫుల్ టైమ్ తెలుగుకే అలాట్ చేసేయాలని ఫిక్స్ అయిపోయినట్టున్నారు సిల్వర్‌స్క్రీన్ తంగం.

# రెండేళ్లు సినిమాలకు దూరం :కియారా అద్వానీ



కియారా అద్వానీ తల్లి కాబోతోంది. ఆమె ఇప్పుడు గర్భవతి. ఆమె, భర్త సిద్ధార్థ్ మల్హోత్రా ఇటీవలే సోషల్ మీడియా ద్వారా ఈ గుడ్ న్యూస్ ని షేర్ చేసుకున్నారు. రెండేళ్ల క్రితం పెళ్లి చేసుకున్న ఈ జంట ఇప్పుడు తల్లితండ్రులు కాబోతున్నారు. కియారా అద్వానీ చేతిలో చాలా సినిమాలు ఉన్నాయి. అయితే ఇప్పటికే సగం షూటింగ్ పూర్తి చేసుకున్న చిత్రాలు, దాదాపు షూటింగ్ పూర్తి అయిన సినిమాలు మినహాయిస్తే మిగతా సినిమాల నుంచి తప్పుకుంది. త్వరలోనే మొదలు కావాల్సిన డాన్ 3 సినిమాని వదులుకుంది. ఆమె స్థానంలో మరో హీరోయిన్ ని తీసుకోనున్నారు. కియారా అద్వానీ మరో రెండేళ్లు సినిమాలకు దూరంగా ఉంటుందట. బాబు లేదా పాప పుట్టిన తర్వాత కొంత విశ్రాంతి తీసుకుంటుందట. ఆ తర్వాత రీఎంట్రీ ఉంటుంది అని ఆమె టీం చెబుతోంది. కియారా భర్త సిద్ధార్థ్ మల్హోత్రా బాలీవుడ్‌లో హీరోగా కొంత గుర్తింపు తెచ్చుకున్నారు. కానీ ఆమె భర్త కన్నా కియారానే హీరోయిన్‌గా పాపులర్.

# జటాధరలో సోనాక్షి సిన్హా



తెలుగు సినిమాల్లో నటించేందుకు బాలీవుడ్ తారలు ఆసక్తి చూపిస్తున్నారు. ప్రియాంకా చోప్రా, అలియాభట్, దీపికా పదుకొణె, జాన్వీకపూర్, అనన్యపాండే వంటి భామలు ఇప్పటికే తెలుగు సినిమాల్లో నటించి అలరించారు. ఇప్పుడు వీరి జాబితాలో సోనాక్షి సిన్హా చేరారు. డిఫరెంట్ కాన్సెప్ట్‌లతో బీటౌన్‌లో హీరోయిన్‌గా గుర్తింపు తెచ్చుకున్నారు సోనాక్షి. ఇటీవల 'హీరామండి'తో అల రించిన ఆమె టాలీవుడ్ ఎంట్రీకి సిద్ధమయ్యారు. సుధీర్‌బాబు హీరోగా నటిస్తోన్న 'జటాధర'తో ఆమె తెలుగులోకి అడుగుపెడుతున్నారు. ఈ విషయాన్ని తెలియజేస్తూ చిత్రబృందం శనివారం పోస్టర్ విడుదల చేసింది. ప్రస్తుతం ఇది ప్రేక్షకుల దృష్టిని ఆకర్షిస్తోంది. పాన్ ఇండియా సినిమాగా ఈ చిత్రం తెరకెక్కుతోంది. వెంకట్ కల్యాణ్ దర్శకత్వం వహిస్తున్నారు. ప్రేరణ అరోరా సమర్పణలో సుధీర్‌బాబు ప్రొడక్షన్స్ పతాకంపై నిర్మితమవుతోంది. 'శాస్త్రీయ, పౌరాణిక అంశాల మేళవింపుతో ఈ కథను రాశారు. ఈ రెండు జానర్స్‌కు చెందిన ప్రపంచాల్ని వెండితెరపై చూస్తున్నప్పుడు ప్రేక్షకులు ఓ సరికొత్త అనుభూతి పొందుతారని సుధీర్‌బాబు తెలిపారు.

# ఆ రోజులు గుర్తొస్తే ఇప్పటికీ బాధేస్తుంది: చిరంజీవి

మహిళా దినోత్సవ సందర్భంగా మెగా ఫ్యామిలీ నుంచి మెగా ఉమెన్స్ పేరుతో ఓ స్పెషల్ ఇంటర్వ్యూ రిలీజైంది. ఈ ఇంటర్వ్యూలో తల్లి అంజనాదేవి, సోదరీమణులు, తమ్ముడు నాగబాబుతో కలిసి పాల్గొన్నారు మెగాస్టార్ చిరంజీవి. ఎంతో సరదాగా సాగిన ఈ ఇంటర్వ్యూలో పలు ఆసక్తికర విషయాలను బయటపెట్టింది మెగా ఫ్యామిలీ.

తన ఫ్యామిలీలో అందరికంటే తానే ఎక్కువ చలాకీగా ఉండేవాడినని చెప్పిన చిరూ, తనకు మూడేళ్ల వయసున్నప్పుడు ఆడుకోవడానికి రోడ్డు మీదకు వెళ్లిపోయి, తిరిగి ఎటు రావాలో అర్థం కాక రోడ్డు మీద ఏడ్చుకుంటూ కూర్చున్నానని, అక్కడున్న ఒకతను తనను చూసి కొలిమిలోకి తీసుకెళ్లి తన ఇంటికి కబురు పంపారని, తన తల్లి వచ్చేసరికి మొత్తం ఒళ్లంతా మసి పూసుకుని ఉండటంతో ఆమె గుర్తు పట్టలేకపోయి, వీడు మా అబ్బాయి కాదని వెళ్లిపోబోతూ డౌట్ తో వెనక్కి తిరిగి చూసి తనను గుర్తుపట్టి ఇంటికి తీసుకెళ్లి తనను తాళ్లతో కట్టేసిందని ఆ రోజుల్ని గుర్తు చేసుకున్నారు చిరూ.ఇప్పుడైతే తాము ఐదుగురుమే కానీ తన తల్లికి మరో ముగ్గురు బిడ్డలు ఉండేవారని, చిన్న వయసులోనే వాళ్లు చనిపోయారని, తమ తండ్రి ఉద్యోగంలో బిజీగా ఉంటే ఇంట్లో అన్ని పనులు తన తల్లే చక్కబెట్టుకునేదని, అప్పటినుంచే తల్లికి అన్ని పనుల్లో హెల్ప్ చేస్తూ ఉండేవాడినని చిరూ తెలిపారు. తాను ఆరో తరగతిలో ఉన్నప్పుడు తన సోదరి రమ అనారోగ్యానికి గురైందని, తల్లి, తాను కలిసి హాస్పిటల్ కు తీసుకెళ్తే రెండ్రోజులకు తను చనిపోయిందని, చేతుల్లో తనను ఇంటికి తీసుకెళ్లి, ఇరుగుపొరుగు సాయంతో అన్ని కార్యక్రమాలు పూర్తిచేశామని, తమ తండ్రి వచ్చేసరికి అంతా అయిపోయిందని, జీవితంలో ఆ క్షణాల్ని మర్చిపోలేనని, ఇప్పటికీ ఆ సంఘటన గుర్తొస్తే బాధేస్తుందని చిరూ అన్నారు.తన తండ్రి గురించి కూడా ఈ ఇంటర్వ్యూలో చిరూ గుర్తు చేసుకున్నారు. చిన్నప్పటి నుంచి



తండ్రి తమకు ఫుల్ ఫ్రీడమ్ ఇచ్చారని, సినిమాల్లోకి వెళ్తా అని చెప్పినప్పుడు ఆయన భయపడ్డారు తప్పించి ఎప్పుడూ వద్దనలేదని, షూటింగ్స్ లో అలసిపోయి ఇంటికొచ్చినప్పుడు అమ్మలా తనను చేరదీస్తూ తనకు సపోర్ట్ గా ఉండేవారని చిరూ వెల్లడించారు.అయితే ఓసారి గూండా సినిమా షూటింగ్ కోసం ట్రైన్ సీక్వెన్స్ చేస్తున్నప్పుడు ఎందుకిలాంటివి చేస్తుంటావ్ అని తనపై కోప్పడ్డారని, ఏం కాదని తాను నచ్చజెప్పినప్పటికీ రేపు నీకొక కొడుకు పుట్టి, వాడు ఇలానే చేస్తే నా భయం నీకు అర్థమవుతుంది అనే వారని, మగధీర షూటింగ్ టైమ్ లో ఓ స్టంట్ చేస్తూ చరణ్ కిందపడినప్పుడు తన తండ్రి పడిన భయం అర్థమైందని చిరూ చెప్పారు.ఇదే ఇంటర్వ్యూలో చిరంజీవి తల్లి కుటుంబమంటే అందరూ కలిసి మెలసి ఉండటమేనని, అందరూ ఒకరికొకరు తోడుగా ఉంటే చూడ్డానికి ఎంతో బావుంటుందని, ఈ రోజుల్లో మనుషుల మధ్య ప్రేమలు తక్కువయ్యాయి అనిపిస్తుందని అన్నారు. తమ ఇంట్లో పిల్లలతోనే కాకుండా కోడళ్లతో కూడా తనకు మంచి అనుబంధముందని, చిరంజీవి భార్య సురేఖ తనకు కోడలు కాదు కూతురని అంజనాదేవి అన్నారు.

# మైత్రి వారి 'కిస్ కిస్ కిస్సిక్'

అల్లు అర్జున్ హీరోగా రష్మిక మందన్న హీరోయిన్‌గా నటించిన 'పుష్ప 2' సినిమా గత ఏడాది డిసెంబర్‌లో ప్రేక్షకుల ముందుకు వచ్చి భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. దాదాపు రూ.2000 కోట్ల వసూళ్లు రాబట్టిన పుష్ప 2 సినిమాలోని కిస్ కిస్ కిస్సిక్ సాంగ్ ఏ స్థాయిలో హిట్ అయిందో అందరికీ తెల్సిందే. దేశ వ్యాప్తంగా పాట ఇంకా కూడా ట్రెండ్ అవుతూనే ఉంది. దేవి శ్రీ ప్రసాద్ సంగీతాన్ని అందించిన ఆ పాటకు మంచి స్పందన వచ్చింది. అంతే కాకుండా అల్లు అర్జున్, శ్రీలీల వేసిన డాన్స్ ఓ రేంజ్‌లో ఆకట్టుకుంది. కిస్సిక్ సాంగ్‌కి అంతర్జాతీయ స్థాయిలోనూ ఓ రేంజ్ రెస్పాన్స్ దక్కింది. ఇప్పుడు కిస్సిక్ సంగతి ఎందుకా అనుకుంటున్నారా... అసలు విషయం ఏంటంటే ఏదైనా పాట సూపర్ హిట్ అయినా, అందులోని పదాలు సూపర్ హిట్ అయినా ఆ లిరిక్స్‌ను సినిమా టైటిల్స్‌గా వినియోగించడం మనం చూస్తూనే ఉన్నాం. కిస్ కిస్ కిస్సిక్ అనే టైటిల్‌తో తెలుగు ప్రేక్షకుల ముందుకు ఒక సినిమా రాబోతుంది. బాలీవుడ్‌లో రూపొందిన 'పింటు కి పప్పీ' సినిమా ను తెలుగులో డబ్ చేయబోతున్నారు. గణేష్ ఆచార్య ఈ సినిమాకు ఒక నిర్మాతగా వ్యవహరించడం విశేషం. ఆయనతో మైత్రి మూవీ మేకర్స్‌కి ఉన్న సన్నిహిత్యం కారణంగానే తెలుగులో మైత్రి వారు ఈ సినిమాను విడుదల చేసేందుకు సిద్ధం అయ్యారు. హిందీలో యూత్ ఫుల్ ఎంటర్‌టైనర్‌గా రూపొందిన పింటు కి పప్పీ సినిమాను తెలుగులో భారీ ఎత్తున విడుదల చేసే విధంగా మైత్రి మూవీ మేకర్స్ ఏర్పాట్లు చేశారు. తెలుగు రాష్ట్రాల్లో మైత్రి పంపిణీ నెట్‌వర్క్ బాగానే ఉంది. కనుక ఎక్కువ థియేటర్‌లలో సినిమాను విడుదల చేసే అవకాశాలు ఉన్నాయి. వీ2ఎస్ ఎంటర్‌టైన్‌మెంట్, గణేష్ ఆచార్య మీడియా ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌లు సంయుక్తంగా నిర్మించిన పింటు కి పప్పీ సినిమా ట్రైలర్‌కి మంచి స్పందన వచ్చింది. యూత్ ఫుల్ ఎంటర్‌టైనర్‌గా ఈ సినిమాను రూపొందించారు. శివ్ హరే ఈ సినిమాకు దర్శకత్వం వహించాడు. హీరో ఎవరికి అయినా ముద్దు పెడితే వారికి వెంటనే పెళ్లి అవుతుంది. ఆ




పాయింట్ చుట్టూ కథను తిప్పుతూ దర్శకుడు శివ్ హరే వినోదాత్మకంగా సినిమాను రూపొందించారు. సినిమాలోని సీరియస్ ఎలిమెంట్స్ సైతం ఆకట్టుకునే విధంగా ఉంటాయని మేకర్స్ అంటున్నారు. ఈమధ్య కాలంలో పెద్ద నిర్మాణ సంస్థలు విడుదల చేస్తున్న డబ్బింగ్ సినిమాలకు మంచి స్పందన దక్కుతుంది. అందుకే ఈ సినిమాకు తెలుగు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన దక్కనుంది. మార్చి 21న ఈ సినిమాను తెలుగులో అత్యధిక స్క్రీన్స్‌లో విడుదల చేసేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి.